# సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ (తేదీ) 30-01-2026 (వారం) శుక్రవారం

|సంపుటి: 25 | సంచిక:30 | | పేజీలు 10 | వెల రూ.3 |

Epaper Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad citytimesdaily.com


## మేడారం అభివృద్ధికి కేంద్రం సాయం చేయలేదు



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మేడారం, సిటీటైమ్స్ :

మేడారం అభివృద్ధికి కేంద్రం నయా పైసా సాయం చేయలేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

» 3లో

## హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

- » సైదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు?
- » రోజంతా హుజురాబాద్ ప్రాంతంలో హై డ్రామా!



» 10లో

# బడ్జెట్‌తో భవిష్యత్ బాట

## మోడీ స్పష్ట ప్రకటన




తరువాయి 2లో

- » 2047 వికసిత భారత్ లక్ష్యమే దిశ
- » తదుపరి 25 ఏళ్లే దేశానికి కీలక కాలం
- » సామాన్యుడి ఆకాంక్షలే బడ్జెట్ పునాది

ఢిల్లీ, జనవరి 29 (సిటీటైమ్స్):

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన వేళ, దేశ భవిష్యత్తు పై స్పష్టమైన దిశను ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. 21వ శతాబ్దంలో తొలి 25 ఏళ్లు పూర్తయ్యాయని, ఇప్పుడు భారత్ తదుపరి కీలక దశలోకి అడుగుపెడుతోందని పేర్కొన్న ఆయన, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న పావు శతాబ్దమే అత్యంత నిర్ణాయకమని స్పష్టం చేశారు. ఈ కొత్త దశలో ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. దేశంలోని సామాన్య ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ బడ్జెట్ రూపుదిద్దుకోనుందని, అదే సమయంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టే బలమైన పునాదులు వేయనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి అవకాశాల సృష్టి, పేద-మధ్యతరగతి వర్గాల ఆశలు నెరవేర్చే విధానాలే ఈ బడ్జెట్ కేంద్రబిందువుగా ఉంటాయని సంకేతాలు ఇచ్చారు.

-- ఆర్థిక సర్వేకు రంగం సిద్ధం

బడ్జెట్ సమావేశాల క్రమంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వే పార్లమెంట్ ముందుకు రానుంది. దేశ ఆర్థిక స్థితిగతులు, వృద్ధి అవకాశాలు, సవాళ్లపై ఈ సర్వే కీలక దిశానిర్దేశం చేయనుందని అంచనా.



## సాగులో తెలంగాణ ముందంజ

- » ఆర్థిక సర్వేలో అనుకూల గణాంకాలు
- » కేంద్ర ఆర్థిక సర్వేలో తెలంగాణ వ్యవసాయ రంగానికి సానుకూల చిత్రణ
- » సాగులోకి వచ్చిన భూమి విస్తీర్ణం పెరుగుదల... రైతాంగానికి ఊరట

తరువాయి 2లో

# మేడిగడ్డ ప్రమాదకరమే

## పార్లమెంట్ వేదికగా కేంద్రం ఖరారు



- ● కేటగిరీ-1 అత్యంత ప్రమాదకర డ్యామ్‌గా మేడిగడ్డకు కేంద్ర గుర్తింపు
- ● దేశంలో మూడు డ్యామ్‌లు తీవ్ర ప్రమాదంలో... రాష్ట్రానికి చర్యలపై స్పష్టమైన సూచనలు

హైదరాబాద్, జనవరి 29 (సిటీటైమ్స్):

తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజ్ భద్రతపై నెలకొన్న అనుమానాలు, ఆందోళనలకు పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం తుది స్పష్టత ఇచ్చింది. డ్యామ్ భద్రతకు సంబంధించి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, మేడిగడ్డ బ్యారేజ్‌ను దేశంలోనే అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన కేటగిరీ-1 డ్యామ్‌ల జాబితాలో చేర్చినట్లు ఖరారు చేసింది. తెదేపా ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ కీలక విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు మొత్తం 1,681 ఉన్నాయని కేంద్ర జలశక్తి శాఖ వివరించింది.

తరువాయి 2లో

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో కలకలం

- » బంగారం-వెండి డాలర్లు మాయం!
- » ఆలయ ప్రచార విభాగంలో సుమారు రూ.10 లక్షల విలువైన డాలర్లు అదృశ్యం
- » గతేడాది ఘటన... తాజా ఆడిట్‌లో వెలుగులోకి, అధికారుల పనితీరుపై అనుమానాలు



యాదగిరిగుట్ట, జనవరి 29 (సిటీటైమ్స్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోటుచేసుకున్న ఘటన భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆలయ ప్రచార విభాగంలో విక్రయానికి ఉంచిన బంగారం, వెండి డాలర్లలో సుమారు రూ.10 లక్షల విలువైన డాలర్లు అదృశ్యమైనట్లు తాజాగా నిర్వహించిన ఆడిట్‌లో వెలుగులోకి వచ్చింది.

తరువాయి 2లో

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు

సిటీటైమ్స్, హైదరాబాద్



ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (KCR)కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు.

తరువాయి 2లో

## వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్‌కు నోటీసులు: హరీశ్‌రావు

సిటీటైమ్స్, హైదరాబాద్:



భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్‌పై బురద చల్లాలని ప్రయత్నించడం.. సూర్యునిపై ఉమ్మి వేయడంలాంటిదేనని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు.

తరువాయి 2లో

## కేసీఆర్‌కు నోటీసులు.. ఇది విచారణ కాదు.. ప్రతీకారం: కేటీఆర్



» 2లో

## ఎన్నికల నేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసులు

జాగృతి అధ్యక్షురాలు

## కవిత



» 2లో

# అడవే ఆలయమైంది..

## గద్దెలపై వనదేవతలు

- » చిలకలగుట్ట నుంచి మేడారం గద్దెలకు సమ్మక్క ఆగమనం
- » గద్దెలపై సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులతో సంపూర్ణ ఘట్టం
- » జంపన్నవాగు నుంచి అడవి దారుల వరకూ లక్షలాది భక్తుల సందడి



మేడారం, జనవరి 29 (సిటీటైమ్స్):

సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో ప్రధాన ఘట్టం పూర్తవడంతో మేడారం వనప్రాంతం భక్తిసంద్రంగా మారింది. చిలకలగుట్ట వద్ద సంప్రదాయ పూజల అనంతరం సమ్మక్క జనంలోకి రావడంతో గద్దెల ప్రాంతమంతా జయజయధ్వానాలతో మార్మోగింది. ఆదివాసీ ఆచారాలకు అనుగుణంగా జరిగిన ఈ ఘట్టంలో డోలు, కొమ్ముబూర వాయిద్యాల నాదాలు, శివసత్తుల పూనకాలు, ఎదురుకోళ్ల మధ్య సమ్మక్క తల్లి మేడారం గద్దెలపై కొలువుదీరారు. ఈ సందర్భంగా మంత్రులు సీతక్క, లక్ష్మణ్‌తో పాటు ఉన్నతాధికారులు సమ్మక్కకు ఘనస్వాగతం పలికారు. గౌరవ సూచకంగా ఎస్పీ గాల్లోకి కాల్పులు జరిపించగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఇప్పటికే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడంతో వనదేవతల సంపూర్ణ సమాగమంతో జాతర అత్యున్నత దశకు చేరుకుంది. జాతర ప్రారంభం నుంచి మేడారం, జంపన్నవాగు పరిసరాలు లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

తరువాయి 3లో

## హార్వర్డ్ నుంచి హైదరాబాద్‌కు సంకేతం

### తెలంగాణ 'రైజింగ్'కు గ్లోబల్ ముద్ర

హార్వర్డ్ వేదికపై తెలంగాణ భవిష్యత్ దిశను స్పష్టం చేసిన సీఎం రేవంత్

పెట్టుబడులు-యువత-వికాసమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 29 (సిటీటైమ్స్):




**తెలంగాణ అభివృద్ధి ప్రయాణానికి అంతర్జాతీయ స్థాయిలో గట్టి ముద్ర వేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ముందడుగు వేశారు. అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆయన, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు, అకడమిక్ వర్గాలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర భవిష్యత్ దిశను స్పష్టంగా వివరించారు.**

తెలంగాణ రైజింగ్-2047' అనే దీర్ఘకాలిక విజన్‌తో రాష్ట్రం ముందుకు సాగుతోందని, పెట్టుబడులు ఆకర్షించడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం, మౌలిక వసతులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆర్థిక-సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించిన రేవంత్ రెడ్డి, విద్య, పరిశ్రమలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో తెలంగాణకు ఉన్న అవకాశాలను ప్రపంచ వేదికపై ఉంచారు. యువత సృజనాత్మక ఆలోచనలు, గ్లోబల్ నైపుణ్యాలే రాష్ట్ర అభివృద్ధికి ఇంధనమని పేర్కొంటూ, తెలంగాణ-భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా మారాలని హార్వర్డ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పారదర్శక పరిపాలన, విధాన పరమైన సంస్కరణలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా తెలంగాణ గ్లోబల్ మ్యాప్‌లో తనదైన స్థానం సంపాదించుకుంటోందని సీఎం వివరించారు.

తరువాయి 2లో

## బాచుపల్లి ప్రభుత్వ భూమిలో భారీ భవన నిర్మాణం

- » రెవెన్యూ యంత్రాంగం అండతోనే అక్రమ కట్టడం
- » సర్వే నెంబర్ 109 ప్రభుత్వ భూమిలో దర్గాగా భవనం
- » స్థానికుల ఆరోపణలు..ప్రభుత్వ చర్యలకు డిమాండ్



బాచుపల్లి, సిటీటైమ్స్:

ప్రభుత్వాలు మారినా.. అధికారులు బదిలీలు జరిగినా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. కోట్ల రూపాయలు విలువజేసే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికార యంత్రాంగమే కాసులకు కక్కుర్తిలో మునిగి అక్రమార్కులకు అప్పనంగా ముట్టజెప్పుతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి దర్గాగా తమకు నచ్చిన విధంగా భారీ భవనాలు నిర్మిస్తున్నారు అంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ మున్సిపల్ అధికార యంత్రాంగం అండదండలు పుష్కలంగా ఉండటమే అనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఎవరు ఏమన్నా ఎన్ని ఫిర్యాదులు చేసినా ఆ పంచాయతీలు తమ వద్దకే వస్తాయనే ధీమాతో కొందరు అధికారులు అక్రమార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కబ్జాదారుల ముడుపులకు కొమ్ము కాస్తున్నారు. దీనికి తాజాగా బాచుపల్లిలో మండలం నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో ధర్గాగా ప్రభుత్వ స్థలంలో భారీ అక్రమ భవనం నిర్మిస్తున్న తీరు నిదర్శనంగా నిలుస్తుంది.

తరువాయి 2లో

## అజిత్ పవార్ ఫ్లైట్ కాక్ పిట్ లో చివరి మాటలివే

- » బయటపెట్టిన డీజీసీఏ..!
- » పైలెట్లు ఇరువురు నిష్ణాతులే
- » వాతావరణం సహకరించకే ప్రమాదం



సిటీటైమ్స్:

మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు బుధవారం ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను, ప్రమాదానికి ముందు చివరి నిమిషాల్లో ఏం జరిగిందో కేంద్రం ఇప్పటికే బయటపెట్టింది. అయితే ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన డీజీసీఏ తాజాగా మరికొన్ని విషయాల్ని వెల్లడించింది. ఇందులో విమాన ప్రమాదానికి కొన్ని నిమిషాల ముందు కాక్ పిట్ లో చివరి మాటలు ఉన్నాయి.అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి ఎయిర్ పోర్టుకు చేరుకున్న తర్వాత అక్కడ దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంది. దీంతో ఏటీసీ సాయంతో విమానం ల్యాండింగ్ కు పైలట్లు ప్రయత్నించారు. ఈ సమయంలోనే పొగమంచు పరిస్థితుల్లో విమానం ల్యాండ్ కావాలా వద్దా అనే నిర్ణయాన్ని పైలట్లకే ఏటీసీ వదిలేసింది. దీంతో పైలట్లు కాసేపు విమానాన్ని చక్కర్లు కొట్టించిన తర్వాత ఫర్వాలేదనుకుని కిందకు దిగే ప్రయత్నం చేసే సమయంలో పరిస్థితి తలకిందులైంది. దీంతో విమానం కుప్పకూలడంతో పాటు అందులో ప్రయాణిస్తున్న వారంతా చనిపోయారు.

తరువాయి 2లో

# బాచుపల్లి ప్రభుత్వ భూమిలో భారీ భవన నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

**––మొద్దు నిద్రలో బాచుపల్లి రెవెన్యూ యంత్రాంగం**

బాచుపల్లి మండలం రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రను వీడటం లేదనే ఆరోపణలకు ఊతమిచ్చేలా రెడ్డి ఎవెన్యూ కాలనీలో ఓ వ్యక్తి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కలుపుకుని ధర్జాగా భారీ భవంతి నిర్మిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. రెడ్డి ఎవెన్యూ కాలనీలో 117 చదరపు గజాల విస్తీర్ణం లో తన ప్లాట్ ఉన్నట్లు మున్సిపల్ అధికారులకు ఓ బిల్డర్ దరఖాస్తు చేసుకోగానే నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ జీ +2 భవంతి నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారు. అయితే ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా సదరు బిల్డర్ సుమారు 30 చదరపు గజాలు విస్తీర్ణంలో ప్రభుత్వం భూమిని కలుపుకుని 140 చదరపు గజాల పైబడి విస్తీర్ణం లో జీ +3 పెంట్ హౌస్ భవంతి నిర్మాణం చేస్తున్నాడు. ఈ భవంతిపై అక్రమ నిర్మాణం చర్యలు తీసుకోండి అంటూ మున్సిపల్ అధికారులకు, ప్రభుత్వ స్థలం కబ్జా అవుతుంది కాపాడండి అంటూ బాచుపల్లి రెవిన్యూ అధికారులకు పలువురు ఫిర్యాదులు చేశారు. అయినా అటు మున్సిపల్ అధికారులు కానీ, ఇటు రెవిన్యూ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా వదిలేశారని స్థానికులు ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.

**––రెవెన్యూ యంత్రాంగం అండతోనే అక్రమ కట్టడం**

సర్వే నెంబర్ 109లో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం విలువ సుమారు 30 లక్షలు రూపాయలు ఉంటుంది. అయితే నిరుపేదలు చిన్న పాటి రేకుల ఇళ్లు, గుడిసెలు వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా తొలగించే బాచుపల్లి రెవెన్యూ అధికారులకు ఇక్కడి కబ్జా కనపడటం లేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. రెవిన్యూ, మున్సిపల్ రెండు శాఖల అధికారుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల అండదండలతోనే దర్జాగా ప్రభుత్వ భూమిలో భారీ భవనం నిర్మిస్తున్నారని విమర్శలు వెలువడుతున్నాయి.

**––కబ్జా జరిగిందని దృష్టికి వచ్చింది.. చర్యలు చేపడతాం -బాచుపల్లి ఆర్ఐ భాను ప్రసాద్**

రెడ్డి ఎవెన్యూ కాలనీలో ఓ బిల్డర్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి భవన నిర్మాణం చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని, ఆ నిర్మాణంపై సర్వేయర్ తో సర్వే చేయించగా సుమారు 15 గజాలు వరకూ ప్రభుత్వ స్థలం ఆక్రమణ చేసి నిర్మించారని తెలిసింది. హైడ్రాకు సమాచారం అందించడం జరుగుతుందని బాచుపల్లి ఆర్ఐ భాను ప్రసాద్ వివరణ ఇవ్వడం గమనార్హం.



# మేడిగడ్డ ప్రమాదకరమే



మొదటి పేజీ తరువాయి

గత వర్షాకాలానికి ముందు దేశవ్యాప్తంగా 6,524 డ్యామ్‌లను, వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లను తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ విస్తృత తనిఖీల్లో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు గుర్తించినట్టు కేంద్రం స్పష్టం చేసింది. ఆ జాబితాలో తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నాయని వెల్లడించింది. మేడిగడ్డ అంశంలో అవసరమైన భద్రతా చర్యలు, నిర్మాణ స్థిరత్వ పరీక్షలు, పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేసినట్లు కేంద్ర జలశక్తి శాఖ తన సమాధానంలో స్పష్టం చేసింది. పార్లమెంట్ వేదికగా కేంద్రం ఈ విధంగా ఖరారు చేయడంతో మేడిగడ్డ బ్యారేజ్ భద్రతపై తక్షణ పరిపాలనా చర్యలు తప్పనిసరిగా మారే పరిస్థితి ఏర్పడిందని, ఈ అంశం ఇక కేవలం రాజకీయ చర్చగా కాకుండా ప్రజా భద్రత అంశంగా ముందుకు వెళ్లనుందని పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.

# హార్వర్డ్ నుంచి హైదరాబాద్‌కు సంకేతం



మొదటి పేజీ తరువాయి

**అమెరికా పర్యటన ముగిసిన వెంటనే స్వదేశానికి చేరుకోనున్న ముఖ్యమంత్రి, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలకు సిద్ధమవుతున్నారు. హార్వర్డ్ వంటి ప్రపంచ స్థాయి వేదికపై తెలంగాణ అభివృద్ధి విజన్‌ను ప్రతిపాదించడం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు మరింత బలపడుతుందని, పెట్టుబడులు–ఉపాధి అవకాశాల పరంగా కొత్త ద్వారాలు తెరుచుకునే సూచనగా ఈ పరిణామాన్ని రాజకీయ, ఆర్థిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి.**

# సాగులో తెలంగాణ ముందంజ

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, జనవరి 29 (సిటీటైమ్స్):**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తాజా ఆర్థిక సర్వే నివేదిక తెలంగాణ వ్యవసాయ రంగానికి ఊరటనిచ్చే సంకేతాలను ఇచ్చింది. దేశవ్యాప్తంగా వ్యవసాయ పరిస్థితులు, సాగు విస్తీర్ణం, భూమి వినియోగం వంటి అంశాలపై చేసిన సమగ్ర విశ్లేషణలో తెలంగాణలో సాగులోకి వచ్చిన భూమి విస్తీర్ణం గణనీయంగా పెరిగినట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా సాగునీటి వనరుల విస్తరణ, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి, పంటల విభిన్నీకరణ వంటి అంశాలు రాష్ట్రంలో సాగు విస్తీర్ణ పెరుగుదలకు దోహదపడినట్లు సర్వే విశ్లేషించింది. దేశంలోని పలు రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ వ్యవసాయం నిలకడగా ముందుకు సాగుతోందని, రైతులకు సాగు అవకాశాలు విస్తరిస్తున్నాయని ఆర్థిక సర్వే గణాంకాలు సూచిస్తున్నాయి.

**–– వ్యవసాయ మౌలిక వసతులు–నీటి వనరుల ప్రభావం**

ఆర్థిక సర్వేలో పేర్కొన్న వివరాల ప్రకారం సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, భూసంస్కరణ చర్యలు రాష్ట్రంలో వ్యవసాయ కార్యకలాపాలకు కొత్త ఊపునిచ్చాయి. భూమి వినియోగంలో మార్పులు, ఆధునిక సాగు పద్ధతుల స్వీకరణ, రైతులకు అందుతున్న విధానపరమైన మద్దతు కారణంగా సాగులోకి వచ్చే భూమి విస్తీర్ణం పెరుగుతోందని సర్వే విశ్లేషించింది. పంటల ఉత్పత్తి, దిగుబడుల్లో స్థిరత్వం కనిపిస్తోందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. కేంద్ర ఆర్థిక సర్వేలో తెలంగాణ వ్యవసాయ రంగానికి వచ్చిన ఈ అనుకూల గణాంకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సానుకూల ప్రభావం చూపే అవకాశముందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# బడ్జెట్‌తో భవిష్యత్ బాట



మొదటి పేజీ తరువాయి

**––నిర్మల రికార్డు బడ్జెట్**

ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రధాని ప్రశంసలు కురిపించారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా భారత పార్లమెంటరీ చరిత్రలో అరుదైన ఘట్టానికి ఆమె చేరువవుతున్నారని, తొలి మహిళా ఆర్థిక మంత్రిగా ఈ ఘనత సాధించటం గర్వకారణమని పేర్కొన్నారు. ఇది దేశ పార్లమెంటరీ చరిత్రలో నిలిచిపోయే క్షణమని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ అదే రోజున బడ్జెట్ ప్రవేశపెట్టనుండటం విశేషంగా మారింది. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి వర్గాలు ఈ బడ్జెట్‌పై భారీ ఆశలు పెట్టుకున్న వేళ, ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. దేశం ముందున్న పావు శతాబ్దానికి బాటలు వేసే బడ్జెట్‌గా ఇది నిలుస్తుందా అన్నదానిపై దేశమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో కలకలం



**ఈ ఘటన గత ఏడాదిలోనే జరిగినప్పటికీ అప్పట్లో గుర్తించకుండా ఉండిపోగా, ఇటీవల లెక్కలు సరిపోల్చే సమయంలో డాలర్ల నిల్వల్లో భారీ వ్యత్యాసం కనిపించడంతో విషయం బయటపడింది. ప్రచార విభాగంలో నమోదైన స్టాక్ వివరాలు, వాస్తవంగా ఉన్న డాలర్ల సంఖ్య మధ్య స్పష్టమైన తేడా ఉండటంతో ఆలయ పరిపాలనలో పర్యవేక్షణ లోపాలున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పవిత్ర క్షేత్రంలోనే విలువైన వస్తువులు మాయమవడం ఆలయ అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై అంతర్గతంగా విచారణ ప్రారంభించినట్లు సమాచారం. స్టాక్ నిర్వహణలో నిర్లక్ష్యమా? లేక ఉద్దేశపూర్వకంగా జరిగిన గల్లంతా? అన్న కోణాల్లో విచారణ సాగుతోంది. విచారణ పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రచార విభాగంలో భద్రతా చర్యలు, లెక్కల నిర్వహణను మరింత కఠినతరం చేయాలని భక్తులు కోరుతున్నారు.**

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు



శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నగర పరిధిలోని ఏదైనా ప్రాంతం వివరాలను తెలపాలని సూచించింది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే.

**––నన్ను ఎర్రవల్లిలో విచారణ చేయండి; సిట్‌కు కేసీఆర్ ప్రత్యుత్తరం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.

**––స్పందించిన సిట్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలనే తమ ఆదేశాలకు కేసీఆర్ ఇచ్చిన సమాధానంపై సిట్ స్పందించింది. తేదీ, విచారణ ప్రదేశంపై న్యాయ సలహా తీసుకుని మరో నోటీసు ఇవ్వనుంది. రేపు విచారణకు హాజరుకాలేనన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ అంగీకరించింది. ఎర్రవల్లిలో విచారణ చేయాలనే కేసీఆర్ విన్నపంపై సిట్ న్యాయ సలహా తీసుకోనుంది. ఆ తర్వాత మరో నోటీసును కేసీఆర్‌కు ఇవ్వనుంది.

## వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్‌కు నోటీసులు: హరీశ్‌రావు



మొదటి పేజీ తరువాయి

**ప్రజావ్యతిరేకత, సింగరేణి కుంభకోణం నుంచి దృష్టిని మళ్లించేందుకు ఈ నోటీసులు ఇచ్చారని విమర్శించారు. రాజకీయ వేధింపులతో మున్సిపాలిటీ ఎన్నికల్లో లబ్ధి పొందే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ సమాజమంతా.. కేసీఆర్ వెంటే ఉందని, రేవంత్‌రెడ్డి రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.**

# కేసీఆర్‌కు నోటీసులు.. ఇది విచారణ కాదు.. ప్రతీకారం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

సిటీటైమ్స్, హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది విచారణ కాదని, ప్రతీకారమని, రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. వివిధ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం.. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు.. ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం"అని కేటీఆర్ తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసులు

### జాగృతి అధ్యక్షురాలు కవిత



మొదటి పేజీ తరువాయి

**సిటీటైమ్స్, హైదరాబాద్; ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని పేర్కొన్నారు. విచారణను పూర్తి చేసే ఉద్దేశం ఉందా లేదా అనేది ఎవరికీ అర్థం కావడంలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు శిక్షపడాల్సిందేనని స్పష్టం చేశారు**

మొదటి పేజీ తరువాయి

# అజిత్ పవార్ ఫ్లైట్ కాక్ పిట్ లో చివరి మాటలివే



సరిగ్గా ఈ సమయంలోనే కాక్ పిట్ లో వినిపించిన సంభాషణను ఫ్లైట్ రికార్డర్ గా చెప్పే బ్లాక్ బాక్స్ లో పైలట్ల మాటలు రికార్డ్ అయ్యాయి. ఇందులో వీరు విమానాన్ని ల్యాండింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చిన తర్వాత కిందకు దింపుతున్న సమయంలో ఒక్కసారిగా పరిస్థితి మారిపోవడంతో "ఓ షిట్" అంటూ గట్టిగా అరిచారు. ఆ తర్వాత విమానం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇక చావు తప్పదని తేలిపోవడంతో వారు ఆ వ్యాఖ్య చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి రికార్డర్ లో నమోదైన సంభాషణ ఇది మాత్రమేనని తెలుస్తోంది. అంటే అంతకు ముందు పరిస్థితి బాగానే ఉన్నట్లు సమాచారం.

**-- ఫ్లైట్ నడిపిన మహిళా పైలెట్.....ఎంతో అనుభవం ఉన్నా.. చివరి నిమిషంలో !!**

మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో డిప్యూటీ సీఎం, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కన్నుమూశారు. జిల్లా పరిషత్, పంచాయితీ సమితి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఆయన బారామతికి చేరుకున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో పవార్ తో పాటు ఆయన వ్యక్తిగత భద్రతా అధికారి, ఒక అటెండెంట్, ఇద్దరు పైలట్లు శాంభవీ పాఠక్, సుమిత్ కపూర్ మరణించారు. విమానంలోని అయిదుమందిలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు.ఈ విమానాన్ని అనుభవజ్ఞురాలైన కెప్టెన్ శంభవి పాఠక్ నడిపారు. పైలట్ కావాలనే లక్ష్యంతో శంభవి పాఠక్ ముంబై విశ్వవిద్యాలయంలో ఏరోనాటిక్స్, ఏవియేషన్ సైన్స్ లో బీఎస్సీ పూర్తిచేశారు. అనంతరం న్యూజిలాండ్ లోని అంతర్జాతీయ కమర్షియల్ పైలట్ అకాడమీ లో 20182019 మధ్య శిక్షణ పొందారు. అక్కడ న్యూజిలాండ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ నుండి కమర్షియల్ పైలట్ లైసెన్స్ పొందారు. ఆమె తండ్రి ఆర్మీ అధికారి.స్వదేశానికి వచ్చాక డీజీసీఏ కమర్షియల్ పైలట్ లైసెన్స్, ఎయిర్ లైన్ పైలట్ కు కీలకమైన 'ఫ్రోజన్ ఏటీపీఎల్'ను పూర్తిచేశారు శాంభవీ పాఠక్. ఫ్లైట్ ఇన్ స్ట్రక్టర్ రేటింగ్ తో ఆమె అసిస్టెంట్ ఇన్ స్ట్రక్టర్ గా కొత్త పైలట్ లకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. స్పైస్ జెట్ నుండి ఏవియేషన్ సెక్యూరిటీ శిక్షణను పొందారు. ఏ320 జెట్ ఓరియంటేషన్ లో నిష్ణాతురాలిగా ఎదిగారు. 2022 ఆగస్టు నుండి వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఫస్ట్ ఆఫీసర్ గా ఆమె వీఐపీలు, పారిశ్రామికవేత్తలు ఉపయోగించే హై పెర్ఫార్మెన్స్ బిజినెస్ జెట్ లీర్ జెట్ 45ను నడుపుతున్నారు.ఏవియేషన్ రంగంలో బిజినెస్ జెట్ ల ఫస్ట్ ఆఫీసర్ ల జీతం అనుభవం, సంస్థను బట్టి మారుతుంటుంది. లీర్ జెట్ వంటి జెట్ లలో పనిచేసేవారికి నెలకు దాదాపు మూడు లక్షల నుండి 4.50 లక్షల రూపాయల వరకు జీతం లభిస్తుందని ఏవియేషన్ వర్గాలు వెల్లడించాయి. ఆమె జీతం కూడా అంతే ఉంటుందని తెలిపాయి. శాంభవీ పాఠక్ తో పాటు కోపైలెట్, కెప్టెన్ సుమిత్ కపూర్ కూడా కన్నుమూశారు. విమానం నడపడంలో వీరికి మంచి అనుభవం ఉంది. సుమిత్ కపూర్16,000 గంటలు, శాంభవీ పాఠక్ కు సుమారు 1,500 గంటల ఫ్లయింగ్ అనుభవం ఉంది. కెప్టెన్ సుమిత్ కపూర్ గతంలో సహారా, జెట్ లైన్, జెట్ ఎయిర్ వేస్ లలో పనిచేశాడు. అనంతరం వీఎస్ఆర్ లో చేరారు. లీర్ జెట్ 45 విమానాల నిర్వహణలో నిష్ణాతుడు. వీరి మరణం పట్ల వీఎస్ఆర్ సంస్థ సంతాపం తెలిపింది.



సిటీ టైమ్స్
తెలుగు దినపత్రిక

# అడవే ఆలయమైంది.. గద్దెలపై వనదేవతలు

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి మొక్కులు చెల్లిస్తున్నారు. చిన్నారులను భుజాలపై ఎత్తుకుని, బంగారాన్ని తల్లులకు సమర్పిస్తూ భక్తులు అడవిని ఆలయంగా మార్చేశారు. జంపన్నవాగులో చెలిమెలు తవ్వి నీటిని తోడుకుంటూ నాటి సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ భక్తులు తన్మయత్వానికి లోనవుతున్నారు. మేడారం గ్రామానికి నలుదిక్కులా గుడారాలు ఏర్పడి, వనమంతా భక్తుల నివాసంగా మారింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ములుగు, మహబూబాబాద్ జిల్లాల ఎస్పీలు క్యూలైన్లు, రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. తొలిసారిగా జాతరలో కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్ కెమెరాలతో పాటు 450 సీసీ కెమెరాలను వినియోగిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండగా, భక్తుల కోసం ఉచిత నీటి సరఫరా, తాత్కాలిక వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన 50 పడకల ఆస్పత్రిని మంత్రి సీతక్క పరిశీలించి వైద్య సేవలపై సూచనలు చేశారు. ఈ నెల 31 వరకు మహాజాతర కొనసాగనుండగా, రానున్న రోజుల్లో భక్తుల రాక మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. వనదేవతల గద్దెల దర్శనంతో మేడారం అడవే ఆలయంగా మారిన ఈ మహాజాతరలో భక్తుల విశ్వాసం, సంప్రదాయం, ఆధ్యాత్మికత ఒకేచోట ప్రతిబింబిస్తున్నాయి.








మైదానం మాట
@citytimesdaily
citytimesdaily.com

# ఫైనల్లో బెంగళూరు



చివరి లీగ్ మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌పై విజయం
12 పాయింట్లతో 'టాప్'గా నిలిచి నేరుగా ఫైనల్‌కు
గ్రేస్ హారిస్, స్మృతి మెరుపులు

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్‌లో మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) టైటిల్ పోరుకు చేరింది. వరుసగా ఐదు విజయాలతో అందరికంటే ముందుగా 'ప్లే ఆఫ్స్' చేరిన ఆర్‌సీబీ జట్టు ఆపై రెండు ఓటములు ఎదుర్కొంది.

అయితే చివరి పోరులో మళ్లీ సత్తా చాటి యూపీ వారియర్స్‌ని చిత్తు చేసింది. 12 పాయింట్లతో 'టాప్'గా నిలిచిన స్మృతి మంధాన బృందం తుది పోరుకు అర్హత సాధించింది. ఇరు జట్ల మధ్య జరిగిన గత మ్యాచ్‌కు 'జిరాక్స్' తరహాలోనే దాదాపు ఈ మ్యాచ్ సాగింది... యూపీ గత మ్యాచ్‌లాగే సరిగ్గా 143 పరుగులే చేయగా, ఛేదనలో గ్రేస్ హారిస్ దాదాపు ఒకే తరహాలో 200కు పైగా స్ట్రయిక్‌రేట్‌తో ఒంటి చేత్తో గెలిపించింది. నాడు 47 బంతులు మిగిలి ఉండగా నెగ్గిన ఆర్‌సీబీ ఈసారి 41 బంతుల ముందు లక్ష్యాన్ని ఛేదించింది. స్కోర్లు సమమైన చోట వికెట్ పడకుండా ఉంటే గెలుపు అంతరం కూడా ఒకేలా ఉండేది! ఈ పరాజయంతో యూపీ వారియర్స్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్లే ఆఫ్స్ అవకాశాలు కోల్పోయిందిి. వడోదర: మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రెండోసారి డబ్ల్యూపీఎల్ టోర్నీలో ఫైనల్లోకి అడుగు పెట్టింది. గురువారం జరిగిన తమ చివరి మ్యాచ్‌లో 2024 విజేత ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై నెగ్గింది. ముందుగా యూపీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (43 బంతుల్లో 55; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ నమోదు చేయగా, కెప్టెన్ మెగ్ లానింగ్ (30 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. నదైన్ డిక్లెర్క్ (4/22) నాలుగు వికెట్లతో యూపీని దెబ్బ తీసింది. అనంతరం బెంగళూరు 13.1 ఓవర్లలో 2 వికెట్లకు 147 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' గ్రేస్ హారిస్ (37 బంతుల్లో 75; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగింది. హారిస్, స్మృతి మంధాన (27 బంతుల్లో 54 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి తొలి వికెట్‌కు 55 బంతుల్లోనే 108 పరుగులు జత చేశారు.

రాణించిన ఓపెనర్లు

అనూహ్యంగా తొలిసారి ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు దిగిన దీప్తి, కెప్టెన్ లానింగ్ కలిసి జట్టుకు శుభారంభం అందించారు. పవర్‌ప్లే ముగిసేసరికి యూపీ వికెట్ నష్టపోకుండా 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50 పరుగులు సాధించింది. అయితే 9వ ఓవర్ నుంచి ఆట మారిపోయింది. తన తొలి బంతికే లానింగ్‌ను అవుట్ చేసిన డిక్లెర్క్, ఐదో బంతికి ఎమీ జోన్స్ (1)ను పెవిలియన్ పంపించింది. ఆ తర్వాత తక్కువ వ్యవధిలో హర్లీన్ (14), ట్రయాన్ (6), శ్వేత సెహ్రావత్ (7) వెనుదిరగ్గా... మరో ఎండ్‌లో జాగ్రత్తగా బ్యాటింగ్ చేసిన దీప్తి 18వ ఓవర్ చివరి బంతికి 40 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. తొలి 10 ఓవర్లలో 82 పరుగులు చేసిన వారియర్స్ తర్వాతి 10 ఓవర్లలో 61 పరుగులు మాత్రమే సాధించింది. హారిస్ దూకుడు యూపీతో ఆడిన గత మ్యాచ్‌లో 40 బంతుల్లోనే 85 పరుగులు చేసిన హారిస్... ఈసారి కూడా సరిగ్గా అంతే లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అదే తరహాలో బ్యాటింగ్ చేసింది. గత మ్యాచ్‌లో బౌండరీల ద్వారా 70 పరుగులు రాబట్టిన ఆమె ఈసారి బౌండరీలతో 64 పరుగులు సాధించింది! పవర్‌ప్లేలో జట్టు 63 పరుగులు చేయగా, హారిస్ వాటానే 49 పరుగులు కావడం విశేషం. ఆ తర్వాత శోభన ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టిన ఆమె 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీని అందుకుంది. ఎట్టకేలకు ఆర్‌సీబీ విజయానికి 36 పరుగులు చేయాల్సిన దశలో హారిస్‌ను అవుట్ చేయగలిగినా ...స్మృతి 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించి మ్యాచ్‌ను ముగించింది.

**స్కోరు వివరాలు**

**యూపీ వారియర్స్ ఇన్నింగ్స్:** లానింగ్ (సి) రాధ (బి) డిక్లెర్క్ 41; దీప్తి (సి) డిక్లెర్క్ (బి) శ్రేయాంక 55; జోన్స్ (ఎల్బీ) (బి) డిక్లెర్క్ 1; హర్లీన్ (బి) హారిస్ 14; ట్రయాన్ (స్టంప్డ్) రిచా (బి) హారిస్ 6; శ్వేత (సి) స్మృతి (బి) బెల్ 7; సిమ్రన్ (సి) అరుంధతి (బి) డిక్లెర్క్ 10; ఎకెల్‌స్టోన్ (ఎల్బీ) (బి) డిక్లెర్క్ 0; శోభన (నాటౌట్) 0; శిఖా (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 143. వికెట్ల పతనం: 1–74, 2–78, 3–95, 4–103, 5–122, 6–137, 7–138, 8–143. బౌలింగ్: బెల్ 4–0–21–1, సయాలీ 2–0–21–0, శ్రేయాంక 4–0–27–1, అరుంధతి 1–0–14–0, డిక్లెర్క్ 4–0–22–4, హారిస్ 3–0–22–2, రాధ 2–0–11–0.

**రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్:** హారిస్ (బి) శిఖా 75; స్మృతి (నాటౌట్) 54; వోల్ (సి) సిమ్రన్ (బి) శోభన 16; రిచా (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 2; మొత్తం (13.1 ఓవర్లలో 2 వికెట్లకు) 147. వికెట్ల పతనం: 1–108, 2–143. బౌలింగ్: క్రాంతి 2–0–29–0, శిఖా 4–0–36–1, దీప్తి 2.1–28–0, ఎకెల్‌స్టోన్ 2–0–14–0, శోభన 2–0–24–1, ట్రయాన్ 1–0–15–0.

**డబ్ల్యూపీఎల్‌లో నేడు**

**ముంబై ఇండియన్స్ x గుజరాత్ జెయింట్స్**



## తొలి టీ20లో ఆసీస్‌పై పాక్ విజయం

**లాహోర్:** ఆస్ట్రేలియాతో మూడు టీ20 సిరీస్‌లో ఆతిథ్య పాకిస్థాన్ శుభారంభం చేసింది. గురువారం తొలి టీ20లో పాక్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. సైమ్ అయూబ్ (40), సల్మాన్ ఆఘా (39) మెరవడంతో మొదట పాకిస్థాన్ 8 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఆడమ్ జంపా (4/24), బార్ట్‌లెట్ (2/26), మహ్లి బీర్డ్‌మ్యాన్ (2/33) బంతితో రాణించారు. ఛేదనలో ఆస్ట్రేలియా తడబడింది. 8 వికెట్లకు 146 పరుగులే చేయగలిగింది. గ్రీన్ (36), బార్ట్‌లెట్ (34 నాటౌట్) మాత్రమే రాణించారు. సైమ్ అయూబ్ (2/29), అబ్రార్ (2/10) ఆస్ట్రేలియాను దెబ్బతీశారు. అయూబ్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు.




### సర్వేలు, గెలుపు అవకాశాల ఆధారంగానే

## అభ్యర్థుల ఎంపిక



మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలు, గెలుపు అవకాశాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్టు తెలిసింది. పోటీ తీవ్రంగా ఉన్నచోట నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత బరిలో ఉన్నవారిలో విజయావకాశాలు మెరుగ్గా ఉన్నవారికి పార్టీ బీ ఫాంలు అందచేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్‌లో మున్సిపల్ ఎన్నికలపై నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్‌కుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పార్టీవర్గాల సమాచారం ప్రకారం.. ఆశావహులు అధికంగా ఉన్నచోట గెలుపు అవకాశాలు ఉన్నవారిని బరిలో నిలిపి, మిగిలిన వారికి పార్టీ, ఇతర పదవుల హామీ ఇచ్చి పోటీ నుంచి తప్పుకొనేలా చూడాలని నాయకులు పేర్కొన్నారు. జగిత్యాలలో సీనియర్ నేత జీవన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ల మధ్య వివాదం కొనసాగుతున్నందున ఆచితూచి వ్యవహరించాలని పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరు అందజేసిన జాబితాలను పరిశీలించి చివరికి అభ్యర్థులను తానే స్వయంగా నిర్ణయిస్తానని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మిగతా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించి స్క్రీనింగ్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చారు. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు క్లీన్‌స్వీప్ చేసేలా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## మేడారం అభివృద్ధికి కేంద్రం సాయం చేయలేదు

మేడారంలో మంత్రి సీతక్కతో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మేడారం అభివృద్ధికి కేంద్రం రూ.3.26 కోట్లు ఇచ్చినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. అందులో వాస్తవం లేదు. కిషన్‌రెడ్డి మాటలు చెప్పడం తప్ప.. చేసిందేమీ లేదు. మేడారాన్ని పూర్తిస్థాయిలో మేం అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు.



## మంత్రి పొన్నంను ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు



**భీమదేవరపల్లి, జనవరి 29( సిటీ టైమ్స్ )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క సాయిలమ్మ జాతరకు విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బొల్లోనిపల్లి మాజీ సర్పంచ్ గోనెల సంపత్, కొత్తకొండ దేవస్థానం ధర్మకర్త డబ్బా శంకర్ ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కుల అయిలయ్య ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి లతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో తాగునీటి సమస్యలు

**పరిష్కరించాలని హెచ్ఎండబ్లు ఎస్ఎస్ బిఎండీ అశోక్ రెడ్డిని కోరిన కేహెచ్ఆర్**




**కుత్బుల్లాపూర్, సిటీ టైమ్స్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండబ్లు ఎస్ఎస్ బిఎండీ అశోక్ రెడ్డిని గురువారం కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ లైన్ పనులు, ఔట్లెట్ లకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై ఎండీ సానుకూలంగా స్పందిస్తూ.. రానున్న రోజుల్లో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పద్మారావు, మనోజ్ రెడ్డి,శరత్ చెంద్ర,దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**
**క్రీడా కారులను ప్రోత్సహించేందుకు పురస్కారాలు**
**రూ.50వేల నగదు, 50వేల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ**





**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో గల మంజీర డైమండ్ హైట్స్ గేట్ కమ్యూనిటీలో నిర్వహించిన "మంజీర ప్రీమియర్ లీగ్" కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు సమాజంలో స్నేహభావం, ఐక్యతను పెంచడంతో పాటు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి కమ్యూనిటీలో ఇలాంటి క్రీడా వేదికలు ఏర్పాటుచేసి, క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మంజీర డైమండ్ హైట్స్ కమ్యూనిటీ వాసులు ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు .క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతుగా 50 వేల నగదు, 50 వేల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ఈ పోటీలో సీనియర్ సిటిజన్స్ జట్లు కూడా పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, మంజీర డైమండ్ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు అనుషమన్ మిశ్రా, సెక్రెటరీ శ్యామ్ ప్రధాన్, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, ఎంసీ మెంబర్స్ అంకుర్, జ్ఞానేశ్వర్, సోమేశ్ మిశ్రా,మంజీరా డైమండ్ హైట్స్ అధ్యక్షులు పి ఆర్ రావు , ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుందర చరి, జాయింట్ సెక్రెటరీ సుమంత్, సీనియర్ నాయకులు, మురుగ, విష్ణు, శివ,సాయి, మధు, సాయి, వంశీ, పిల్లలు, పెద్దలు, సీనియర్ సిటిజన్స్, గేటెడ్ కమ్యూనిటీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో విశేష సేవలు...త్రివేణి డైరెక్టర్‌కు జాతీయ గౌరవం

*** వినూత్న విద్యాబోధనకు రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ డైరెక్టర్స్ అవార్డు**
*** సమగ్ర విద్యా విధానంతో వేలాది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది**

**బెంగళూరు, జనవరి 29 (సిటీటైమ్స్):**

విద్యా రంగంలో వినూత్న విధానాలతో విశేష సేవలు అందిస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి ప్రతిష్టాత్మక రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ డైరెక్టర్స్ అవార్డు-2026 లభించడం ద్వారా తెలంగాణ విద్యా రంగానికి జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. భారత ప్రభుత్వ ధృవీకరణతో ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్‌లో ఈ అవార్డును ప్రదానం చేయగా, విద్యాబోధనలో నూతన పంథాను అవలంబిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని ప్రశంసించారు. యువతను కేవలం విద్యలోనే కాకుండా క్రమశిక్షణ, నైపుణ్యాలు, విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యమని అవార్డు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి స్పష్టం చేశారు. ఈ గౌరవప్రదమైన అవార్డు లభించడంపై త్రివేణి పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్‌కు అభినందనలు తెలిపారు.




## వీఎన్ఆర్ పార్క్ కాపాడడానికి ఏడీ సర్వే నిర్వహించాలి

**ఆకుల సతీష్ డిమాండ్**

**నిజాంపేట్, సిటీటైమ్స్:**

నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ సర్వే నెంబర్ 142, 143, 144, నందు మూడు ఎకరాల విస్తీర్ణం గల రూ.200 కోట్ల విలువైన స్థలాన్ని కాపాడడం కోసం ఏడీ సర్వే నిర్వహించాలని స్థానిక నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సర్వే ఆధారంగా వీఎన్ఆర్ పార్క్ స్థలం కాపాడడానికి ఆస్కారం ఉన్నందున తక్షణమే ఏడి సర్వే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018 నుంచి గ్రామపంచాయతీ పార్కు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలను పెంచడం పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి స్థాయి వ్యక్తి అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఆర్డిఓ మల్లయ్య, ఏడి సర్వేయర్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ ప్రైవేట్ కన్స్ట్రక్షన్ వాళ్లకి పార్కు స్థలం ప్రభుత్వ యు ఎల్ సి కాదని ప్రవేట్ స్థలమని తప్పుడు రిపోర్టు ఆధారంగా 2023 సెప్టెంబర్లో పార్కును కబ్జా చేసుకుని ఫెన్సింగ్ వేస్తే, మేము పూర్తి ఆధారాలతో పలుమార్లు కలెక్టర్ కి హైడ్రాకి ఫిర్యాదు చేయగా ఇదే నెలలో హైడ్రాధికారులు వి ఎన్ఆర్ పార్క్ కబ్జా నుంచి విడిపించడమే కాకుండా పెన్సింగ్ వేసి రక్షించడం హర్షించదగిన పరిణామం అన్నారు. కానీ పార్క్ స్థలం ప్రభుత్వ భూమి అని వీఎన్ఆర్ కాలేజ్ స్కూల్ నందు సీలింగ్ భూమే కాకుండా సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమి కూడా ఉంది హైకోర్టు ఉత్తర్వుల మేరకు గత 27న ఏడి సర్వే కాదేశించిన వీఎన్ఆర్ కాలేజీ స్కూల్ యాజమాన్యం సహకరించకపోవడంపై అడిషనల్ కలెక్టర్ విజేందర్ కి తక్షణమే పిఎన్ఆర్ కాలేజ్ ప్రభుత్వ భూమి సీలింగ్ భూమి ఆక్రమణ పై పూర్తిస్థాయిలో సర్వే చేయాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బతికున్న ఎస్ఐని చంపేసిన బిఆర్‌కే న్యూస్!

*** బతికున్న ఎస్ఐ మధును, చనిపోయినట్టు ప్రసారం చేసిన బిఆర్‌కే న్యూస్‌పై ఆగ్రహం..**
*** నిర్ధారణ లేకుండా వార్తలు... జర్నలిజం నైతికతపై తీవ్ర ప్రశ్నలు..**
*** వేరే పత్రికల వార్తలు కాపీ చేసింది నిజం కదా.?**
*** బతికున్న ఎస్ఐకి చనిపోయినట్టు బిఆర్‌కే చానల్ లో ప్రసారం చేసింది నిజం కదా.?**
*** యాచారం ఘటనపై తప్పుదారి పట్టించిన బిఆర్‌కే చానల్ పై ప్రజల్లో ఆగ్రహం..**
*** సోషల్ మీడియా అబద్ధాలే న్యూస్‌లా.? మీడియా వర్గాల్లో చర్చ..**
*** నిజం చెప్పాలంటూ బిఆర్‌కే చానల్‌కు బహిరంగ సవాల్..**

**కీసర జనవరి 29, ( సిటీ టైమ్స్ ):**

సత్యాన్ని చెప్పాల్సిన మీడియానే అసత్యాన్ని ప్రసారం చేస్తే,అదే ప్రజలను మభ్యపెట్టే నేరమవుతుంది..జర్నలిజం విలువలు, మీడియా చట్టాలు, నైతిక నియమాలపై అవగాహన ఉందా.? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బిఆర్‌కే న్యూస్ చానల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆరోపణలు మీడియా వర్గాల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.. ప్రజా సమస్యలపై నిజాన్ని వెలుగులోకి తేవాల్సిన చానల్, వేరే పత్రికల్లో వచ్చిన వార్తలను మూలం చెప్పకుండా స్కాన్ చేసి ప్రసారం చేయడం ఎంతవరకు సమంజసం ? ఇదేనా జర్నలిజం.? అని ఆగ్రహంతో పత్రిక విలేకరులు ప్రశ్నిస్తున్నారు.

**★ మీడియా నైతికతకు విరుద్ధంగా వ్యవహారం....**

సోషల్ మీడియాలో వైరల్ అయిన సమాచారాన్ని నిర్ధారణ లేకుండా ప్రసారం చేయవచ్చని బిఆర్‌కే న్యూస్ వాదిస్తోంది..వైరల్ అయిన సమాచారాన్ని చదవొచ్చు, ప్రశ్నించొచ్చు, కానీ వేరే పత్రికలో ప్రచురితమైన వార్తలను యథాతథంగా తీసుకుని, స్వంత వార్తలాగా చూపించడం మీడియా నైతిక విలువలను తుంగలో తొక్కినట్టే, ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై స్వయంగా దర్యాప్తు చేసి వార్తలు రాయడమే జర్నలిజం.ఇతరుల వార్తలను కాపీ చేయడం కాదు,ఏది పడితే అది ప్రచురించడం జర్నలిజానికే సిగ్గుచేటు అని బిఆర్‌కే న్యూస్ చానల్ యాజమాన్యం కు ఇది కూడా తెలియదా.? అని ప్రశ్నిస్తున్నారు పత్రిక విలేకరులు..

**★ యాచారం ఘటనలో ఘోర తప్పిదం.....**

యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో, ఎస్ఐ మధు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారు ఆపకుండా వేగంగా దూసుకెళ్లింది, ఆ సమయంలో ఎస్ఐ మధు కారు బోనెట్‌పైకి ఎక్కగా, సుమారు 500 మీటర్ల మేర లాగుతూ వెళ్లిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది..అదే సమయంలో ఆ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక మహిళకు చేయి ఎముక విరగగా, ఒక పురుషుడు, ఒక ఏడాది చిన్నారికి స్వల్ప గాయాలు అయ్యాయి. కారు వేగం తగ్గిన సమయంలో ఎస్ఐ మధు, బోనెట్‌పై నుంచి దూకి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు..ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు స్పష్టం చేశారు..

**★ బతికున్న ఎస్ఐని చంపేసిన బిఆర్‌కే న్యూస్.. ఈ వార్త మీ చానల్ లో వచ్చింది నిజం కాదా.?....**

ఈ ఘటనలో ఎస్ఐ మధు, చనిపోయారని, ఆయన కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయిందని బిఆర్‌కే న్యూస్ చానల్ నిర్ధారణ లేకుండా వార్తలు ప్రసారం చేయడం తీవ్ర దుమారం రేపింది..బతికున్న పోలీస్ అధికారిని చనిపోయినట్టు ప్రచురించడం ఇదేమి జర్నలిజం.? ఇది కూడా సోషల్ మీడియా నుంచే తీసుకున్న అబద్ధమా.? ఎలాంటి ధృవీకరణ లేకుండా ఇలాంటి వార్తలు ఎలా ప్రసారం చేశారు.? పత్రిక వర్గాలు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు సమాధానం ఉందా.? సిటీ టైమ్స్, విధి నిజం తెలుగు దినపత్రిక విలేకరులు బిఆర్‌కే ఛానల్ పై..సూటి సవాల్.. ఎస్ఐ మధు, మృతిచెందారని మీకు ఎవరు చెప్పారు ? యాచారం పోలీస్ స్టేషన్ నుంచి నిర్ధారణ చేసుకున్నారా.? లేదా సోషల్ మీడియాలో వచ్చిన అబద్ధాలనే నిజాలుగా మార్చారా.? నిజాయితీగా వార్తలు రాసే పత్రికలపై నోటీసుల బెదిరింపులు చేయడం కాదు,మీ తప్పులకు సమాధానం చెప్పే ధైర్యం ఉండాలి..

**★ చివరి హెచ్చరిక..జర్నలిజం పేరుతో అబద్ధాలు కాదు......**

దమ్ము, ధైర్యం ఉంటే యాచారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎస్ఐ మధు బతికున్నారా లేదా స్వయంగా చూసి చెప్పండి ఎస్ఐ మధుకి వారి కుటుంబ సభ్యులకి క్షమాపణ చెప్పండి..నాగారం డివిజన్, ఘట్కేసర్ సర్కిల్ 6 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సిటీ టైమ్స్ దినపత్రికలో వచ్చిన వార్త బిఆర్‌కే ఛానల్ లో కాపీరైట్ చేసిందని మీ తప్పును అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పండి కానీ బిఆర్‌కే ఛానల్ పరువును కాపాడే ప్రయత్నంలో సోది కబుర్లు వార్తలు చేయకండి దమ్ము ధైర్యం ఉంటే మీడియా వర్గానికి క్షమించమని కోరుకోండి జర్నలిజం విలువలను గౌరవిస్తూ జర్నలిజం భిక్ష వేస్తాం అని పత్రిక విలేకరులు అంటున్నారు..నిజాన్ని నిజంగా చెప్పడమే జర్నలిజం.. అబద్ధాలను వార్తలుగా మార్చడం నేరం అనేది బిఆర్‌కే ఛానల్ యజమాన్యం గుర్తుపెట్టుకోవాలి.. ఇకనైనా నిజాన్ని నిర్భయంగా వార్తలు ప్రసారం చేసి జర్నలిజం విలువలను కాపాడుకోవాలని స్థానిక విలేకరులు మీడియా వర్గాలు కోరుతున్నారు..






## కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి ఫేస్ 4 తెలంగాణ స్టేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ. 15లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభించుకోవడం అభినందనీయమని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతులు మీదుగా కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని తెలిపారు. అన్నిరకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, గచ్చిబౌలి ఫేస్ 4 తెలంగాణ స్టేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు కేటాయించి , ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అన్నారు. దీనికి సహకరించిన పిఎసి చైర్మన్ గాంధీకి కార్పొరేటర్ రాగం నాగేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, పిఎసి చైర్మన్ గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాలనీ వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రెసిడెంట్ వెంకటయ్య, సెక్రటరీ వెంకటేశ్వర్రావు, ట్రెజరర్ రియాజ్, వైస్ ప్రెసిడెంట్ జానీ బాబా, జాయింట్ సెక్రటరీ సంపత్ రావు, జోర్జ్, పాస్టర్ రాజ్ కుమార్,



సయ్యద్ నయీమ్, ఈసీ మెంబర్స్ గంగాధర్, సాయిలేష్, కల్పన ఠాకూర్, మధుసూదన్ రెడ్డి, పద్మారావు ఇస్మాయిల్, చాంద్ పాషా, రఘురామం స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బై నెంబర్ ముసుగులో ప్రభుత్వ భూమి మాయం?

* అనుమతులు 150లో... నిర్మాణాలు 151 రేగులకుంట భూమిలో
* అక్రమ నిర్మాణాలపై అధికారులకు 'జనం కోసం' ఫిర్యాదు
* యుద్ధప్రాతిపదికన చర్యలకు ఆర్డీవో ఆదేశాలు


# 2-45/1/101, V.R. Residency, Gauthaminagar, Chandanagar, Hyderabad-500 050.

Date : 28/01/2026

To
The District Collector,
Ranga Reddy District

To
The Commissioner,
Hyderabad Disaster Management & Asset Protection Agency (HYDRAA), Buddha Bhavan, Hyderabad.

To
The Commissioner,
Greater Hyderabad Municipal Corporation (GHMC), Tank Bund, Hyderabad.

SUBJECT:

Urgent Legal Request for Immediate Stoppage and Demolition of Illegal Construction on Government Lake Land — Regulakunta, Survey No. 151, Hafeezpet Village, Serilingampally Mandal

Respected Sir,

I, the undersigned, Kasireddy Bhaskara Reddy, President of JANAM KOSAM, hereby submit this formal and legal complaint seeking immediate intervention and enforcement action against the ongoing illegal construction on protected government lake land (Regulakunta) situated in Survey No. 151, Hafeezpet Village, Serilingampally Mandal.

This complaint is submitted with reference to the following official and legally valid records:

- RDO Rajendranagar Digital Survey Report dated 10-09-2020, File No. D/1682/2020
- JANAM KOSAM complaint dated 12-08-2020
- My repeated complaints dated 12-12-2023, 24-09-2025, 15-10-2025 and 24-12-2025 (copies enclosed)

Received on 29/01/26
Inward Section Clerk
Miyapur, Circle-48
SLP Zone, GHMC

29 JAN 2026
28 JAN 2026

**శేరిలింగంపల్లి, జనవరి 29 (సిటీటైమ్స్):** హఫీజ్‌పేట్ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై మరోసారి తీవ్ర ఆందోళన కలిగించే అంశం వెలుగులోకి వచ్చింది. సర్వే నెంబర్ 150 పేరిట బై నెంబర్ ద్వారా అనుమతులు పొందుతూ, వాస్తవానికి సర్వే నెంబర్ 151కు చెందిన రేగులకుంట ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అక్రమాలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని కోరుతూ 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి గురువారం జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి, డిప్యూటీ కమిషనర్ సర్కిల్-48 మియాపూర్, సర్కిల్-48 ఏసీపీలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అదే విధంగా హఫీజ్‌పేట్ సర్వే నెంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ భూమిని కాపాడి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలోనూ ఫిర్యాదు నమోదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, న్యాయస్థానంలో యుద్ధప్రాతిపదికన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి, విలువైన ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి తహసీల్దార్‌ను ఆదేశించినట్లు 'జనం కోసం' అధ్యక్షుడికి ఫోన్ ద్వారా తెలిపారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన ఆర్డీవో నిర్ణయంపై 'జనం కోసం' హర్షం వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ఈ అక్రమ నిర్మాణాలు మరియు ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంలో గతంలో మియాపూర్‌లో పనిచేసిన ఒక పోలీసు అధికారి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని 'జనం కోసం' ఆరోపించింది. ఈ అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సమగ్ర దర్యాప్తు జరిపించి పూర్తి నివేదిక తెప్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో రాజీకి తావులేదని స్పష్టం చేస్తూ, చివరి వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని 'జనం కోసం' ప్రకటించింది.

# మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధికోసం.. కెసిఆర్ కు సిట్ నోటీసులు

–ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్
–ఎవరెస్టు శిఖరమంతా ఎత్తు ఎదిగిన కె.సి.ఆర్ ను బలహీనపరచాలనుకోవడం రేవంత్ మూర్ఖత్వం
–కేసులకు భయపడం బరిగీసి బారాబర్ కోట్లాడుతాం
--మాజీమంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి
–మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్



**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 29**

ప్రభుత్వ వ్యతిరేకతను,పాలన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి మున్సిపల్ ఎన్నికలలో లబ్ధిపొందడానికి సిట్ విచారణ పేరుతో కె.సి.ఆర్ కకు నోటీసులు అందజేయడాన్ని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం వనపర్తి లోని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ నాయకులు వై.ఎస్.ఆర్,చంద్రబాబు నాయుడు వంటి వారికంటే బలవంతులు కారని.... తెలంగాణ రాష్ట్ర సాధనను చంద్రబాబు,వై.ఎస్.ఆర్ అణచాలని,ఆపాలని,నిరోధించాలని ఎన్ని కుట్రలు పన్నినా మనో నిబ్బరంతో ఎదుర్కొని రాష్టాన్ని సాధించిన కె.సి.ఆర్ కి ఈ విచారణలు,కేసులు వెంట్రుకతో సమానమని అన్నారు.ప్రభుత్వం చేసే చిలిపి,చిల్లర చేష్టలతో వారి మీద ప్రజలు అసహ్యం,ఏహ్యాభావం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బరిగీసి బారాబర్ కోట్లాడుతాం బి.ఆర్.ఎస్ జండా ఎగరవేస్తామని నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.పట్టణ అభివృద్ధి నిరంజన్ రెడ్డికి ముందు నిరంజన్ రెడ్డి తర్వాత చూడాలి.నిరంజన్ రెడ్డి హయాములో అభివృద్ధి పరుగులు పెట్టింది. ప్రజలు నిజం వెంట,అభివృద్ధి వెంట నిలబడాలి.స్వామి గౌడ్ మాజీ శాసన మండలి చైర్మన్ వనపర్తి మున్సిపల్ ఇంచార్జ్ స్వామిగౌడ్ గురువారం ఎన్నికలో బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున పోటీచేబోతున్న 29మందితో కూడిన మొదటి జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ నిజమైన ప్రజా సేవకులను,పార్టీ విధేయులను వడపోసి ప్రకటించామని ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించి నిరంజన్ రెడ్డి కి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పాలన చేతకాక ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఫోన్ ట్యాపింగ్ డ్రామా ఆడుతున్నారని గూఢచార వ్యవస్థ ఈ నాటిది కాదని కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కోసం టి.వి.సీరియల్ నడుపుతున్నారని కె.సి.ఆర్ గారికి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలకు ఇస్తామన్న 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా,సకాలములో యూరియా అందించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీనీ డిమాండ్ చేశారు సుపరిపాలన కోసం బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి కోసం,ప్రజా ప్రయోజనాల కోసం సి.పి.ఎం.పార్టీతో పొత్తు. పొత్తులో బాగంగా సి.పి.యం పార్టీకి 18,21వార్డుల కేటాయింపు .నందిమల్ల.అశోక్ జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్.పట్టణ అభివృద్ధిలో మిత్రపక్షాల సహకారం అవసరమని గౌరవ నిరంజన్ రెడ్డి గారు సి.పి.ఎం పార్టీకి స్నేహహస్తం అందించారని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు. పొత్తులో బాగంగా రెండు సీట్లలో (18,21)పుట్ట.ఆంజనేయులు,మదన్ పోటీచేస్తారని అశోక్ తెలిపారు.ఈ సమావేశములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్లు బి.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్,గంధం. బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి.ప్రేమ్ కుమార్, వెంకట్ సాగర్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము,నీలస్వామి ,జానంపేట.శ్రీనివాసులు,నందిమల్ల.రవి ఉన్నారు.

# చిల్లర రాజకీయాల సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ సర్కార్ కూలిపోయే కాలం వచ్చేసింది
కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అన్యాయం
తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్
ముమ్మాటికీ కక్ష సాధింపే ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట
రేవంత్ సర్కార్ పై పోరాటం ఆగదు
-బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం



**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడంపై శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర డ్రామాలు మానాలని సూచించారు. ప్రజలకిచ్చిన హామీలు, పరిపాలన పై దృష్టి పెడితే మంచిదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బొగ్గు కుంభకోణం, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని తమ అసమర్థతను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్నదన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. పోలీసులు ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. చావు నోట్లో తలబెట్టి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ లీడర్ కేసీఆర్ అన్నారు. అలాంటి నాయకుడికి అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం... రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేదని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. పోలీసులు చట్ట ప్రకారం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే స్కాంలు రోజుకొటి బయట కి వస్తున్నాయన్నారు. నోటీసులతో వచ్చేది.. పోయేది ఏమి లేదని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# విద్యుత్ సమస్యలపై 'విద్యుత్ ప్రగతి బాట'

* నల్లగండ్ల–గోపనపల్లి ప్రాంతాల్లో లోవోల్టేజ్, అంతరాయాలపై అధికారులతో చర్చ
* కొత్త సబ్‌స్టేషన్‌కు ఖాళీ స్థలాల పరిశీలన



**శేరిలింగంపల్లి, జనవరి 29 (సిటీటైమ్స్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామం, నల్లగండ్ల హుడా కాలనీ, గోపనపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంత్రిప్రగడ సత్యనారాయణ రావు దృష్టిసారించారు. 'విద్యుత్ ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాలను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన ఆయన, తరచూ ఎదురవుతున్న లోవోల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, పెరుగుతున్న వినియోగ అవసరాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్‌లో పెరుగనున్న లోడును దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు అనువైన ఖాళీ స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు పాల్గొని తమ ప్రాంతాల్లోని విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అయ్యప్ప సొసైటీలో నరేన్ ఎలైట్–అపోలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం





* ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ... క్యాన్సర్‌పై అవగాహన

**శేరిలింగంపల్లి, జనవరి 29 (సిటీటైమ్స్):** నరేన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప సొసైటీలోని నరేన్ ఎలైట్ వేదికగా నిర్వహించిన అపోలో ఉచిత వైద్య శిబిరం బుధవారం విజయవంతంగా ముగిసింది. అపోలో హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని పేదలు, అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ చేపట్టడంతో పాటు క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను సద్వినియోగం చేసుకున్నారు. నరేన్ ట్రస్ట్ చైర్మన్ చాగన్లా నరేంద్రనాథ్ శిబిరాన్ని సందర్శించి సేవలందించిన వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యుడు డాక్టర్ కవేటి అఖిల్ కుమార్, పారామెడిక్ కింథల శ్యామ్, కమ్యూనిటీ ఎగ్జిక్యూటివ్ మౌనిక, ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్ ఖ్వాజా సేవలందించగా, స్థానికులు విస్తృతంగా పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందిస్తాం

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దామోదర్ గౌడ్

**పానగల్ సిటీటైమ్స్ జనవరి 29:-** జిల్లాలో పంట సాగుచేసిన రైతులకు సరిపడా యూరియాను అందించడం జరుగుతుందని వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దామోదర్ గౌడ్ రైతులకు వివరించారు. గురువారం ఆయన పానగల్ మండల కేంద్రంలో యూరియా పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దామోదర్ గౌడ్ రైతులతో మాట్లాడారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా బస్తాలను బుక్ చేసుకోవాలని సూచించారు, పానగల్ మండల కేంద్రంలో ఒకే రోజు యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు 1650 బస్తాలను ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు, రైతులకు యాప్ ఇన్స్టలేషన్, వినియోగించడంలో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బంది సహకరించాలని సూచించారు, అనంతరం మండలంలోని గ్రామాలలో రైతులు సాగుచేసిన పంటల వివరాలు, ఇతర అంశాలపై వ్యవసాయ అధికారి, ఏఈఓ లతో ఆయన సమావేశమై మాట్లాడారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మణిచందర్, సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పానగల్ లో యూరియా పంపిణీ నీ పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దామోదర్ గౌడ్

## 14వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముమ్మడి పావని పరమేశ్వరాచారి నామినేషన్



**వనపర్తి జనవరి 29 (సిటీ టైమ్స్)**

వనపర్తి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 14వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముమ్మడి పావని పరమేశ్వరాచారి నామినేషన్ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ సమాజంలో ఇప్పుడు ఉండే పరిస్థితుల్లో మామూలు వ్యక్తులు పోటీల్లో ఉండే పరిస్థితుల్లో లేదు ఎక్కడ చూసినా డబ్బు మద్యం ఏరులై పారుతున్న ఈ సమాజంలో ఎలక్షన్ లో నిలబడ్డ కొందరు వ్యక్తులు అధికంగా ఖర్చు చేస్తూ ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేస్తూ వార్డుల డెవలప్మెంట్ జరగకుండా మున్సిపాలిటీల నుండి నిధులు వచ్చి నా కొందరు తాత్కాలిక పనులు చేస్తూ అధిక లాభాలు అర్జిస్తూ కాలయాపన చేస్తున్నారు ప్రజలు డబ్బుకు మద్యానికి బానిసలు కాకుండా నిజమైన ప్రజలపై ప్రేమ ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వ్యక్తులకు మీ విలువైన ఓట్లు వేసి గెలిపించి వార్డు డెవలప్ కొరకు కృషి చేయాలని అబద్ధాలు మాట్లాడి అధికారంలోకి వచ్చే వారికి సరైన గుణపాఠం చెప్పాలని ప్రతిరోజు వార్డులో ఏ సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కారం చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని 24 గంటలు ఎప్పుడు పిలిచినా పలికే వ్యక్తులను ఎన్నుకోవాలని డబ్బులకు కక్కుర్తి పడే వ్యక్తులను అహంకారంగా ఉండే వ్యక్తులను ఎన్నుకోవద్దని ప్రజా సమస్యలు అంటే కుటుంబ సమస్యగా భావించి పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని విలువైన ఓటును అమ్ముకోవద్దని గత కొంతకాలంగా రైతులు ప్రజా సమస్యలపై నిరంతరపోరాటం చేస్తున్న మేము వార్డు డెవలప్ చేయాలని ఉద్దేశంతో పోటీలో ఉండడానికి వచ్చామని మీకు 24 గంటలు అందుబాటులో ఉండి వార్డులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకర్ గంజి ఏరియాలో ట్రాఫిక్ సమస్య స్ట్రీట్ లైట్ల సమస్య లో ఓల్టేజీ సమస్యనిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కానీ రేషన్ కార్డులు కానీ పించన్లు కానీ ప్రజల సమస్యలు మా సమస్యగా భావించి అర్హులైన వారందరిక ప్రభుత్వంతో పోరాటం చేసిఇప్పించే విధంగా పోరాడుతామని మీ విలువైన ఓటు వార్డు డెవలప్ కొరకు వేసి వేయించి గెలిపించాలని వార్డు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము, గుర్తు అతి త్వరలో వస్తుంది గమనించగలరని తెలిపారు.

## 21వ వార్డు CPM BRS అభ్యర్థిగా పుట్ట ఆంజనేయులు నామినేషన్ వేశారు





**వనపర్తి జనవరి 29 (సిటీ టైమ్స్)**

వనపర్తి జిల్లా మున్సిపల్ ఎన్నికలలో CPM BRS ఎన్నికల పొత్తు కుదిరింది. సిపిఎం పార్టీ కి 18 వ వార్డు, 21వ వార్డు కేటాయించారు. బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థులు 18 వ వార్డు గంధం మదన్, 21 వ వార్డు పుట్ట ఆంజనేయులు కు సిపిఎం కేటాయించింది. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారితో చర్చలు జరిగాయి. వనపర్తి మున్సిపాలిటీలో మిగిలిన 31 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తారని 33 వార్డులను బిఆర్ఎస్ సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం కు రెండు వార్డులు కేటాయించారు. 18 వ వార్డు గంధం మదన్ 21 వ వార్డు పుట్ట ఆంజనేయులు సిపిఎం అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు సిద్ధమయ్యారు. జనవరి 29న 18 వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి గంధం మదన్, 21 వ వార్డు బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా పుట్ట ఆంజనేయులు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థుల ను సిపిఎం బిఆర్ఎస్ కార్యకర్తలు గట్టి కృషి చేసి గెలిపించాలని, సిపిఎం కార్యకర్తలు సిపిఎం ప్రజాసంఘాల కార్మికులు, రైతులు,మేధావులు, ఉద్యోగులు మిగిలిన 31 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యము కార్మికులు కష్టజీవుల కోసం కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులు 18 వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి గంధం మదన్,21 వ వార్డు అభ్యర్థి పుట్ట ఆంజనేయులకు సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని, మిగతా వనపర్తి మున్సిపాలిటీలో ఉన్న 31 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధిని చూసి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రాజు, సిపిఎం పట్టణ నాయకులు డి.కురుమయ్య, జి. బాలరాజు, సి.పుల్లయ్య, గంధం గట్టయ్య,బిఆర్ఎస్ 21వ వార్డు ఇన్చార్జి గంధం విజయ్, 21 వ వార్డు అధ్యక్షులు డి తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ దానియేలు, బి ఆర్ఎస్ యువ నాయకులు మంద రాము, వార్డు నాయకులు డి వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు సూర్యవంశం గిరి, జోహెబ్,గోర్ల బాలయ్య, హేమంత్,సిపిఎం నాయకులు ఏ.రమేష్, డి. శ్రీను,గోర్ల భాస్కర్,జి.మన్యం,ఉమా, సాయి లీల, శేషన్న, జి. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం లో 63... ఇస్నాపూర్ లో 66

**పటాన్‌చెరు, జనవరి 29 (సిటీటైమ్స్):**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో గురువారం రెండో రోజు నామినేషన్ ల స్వీకరణ నేపథ్యంలో మొత్తం 18 వార్డులకు గాను బీజేపీ 13, కాంగ్రెస్ 20,బీఆర్ఎస్ 21, ఇండిపెండెంట్ 09 మొత్తం 63 నామినేషన్ లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 26 వార్డు లకు గాను కాంగ్రెస్ 28, బీజేపీ 15, బీఆర్ఎస్ 17 బీఎస్పీ 1,జనసేన 1, ఇండిపెండెంట్ 4 మొత్తం 66 నామినేషన్ లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

# ములకనూరులో సమ్మక్క–సారలమ్మ ను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం





**భీమదేవరపల్లి: జనవరి 29( సిటీ టైమ్స్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరులో జరుగుతున్న సమ్మక్క,సారలమ్మ జాతర వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జాతరను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయం ప్రకారం అమ్మవార్లు గద్దెలపైకి వచ్చేటప్పుడు ఫైరింగ్ నిర్వహించే ఆచారం ఉన్నదని,దీనిపై స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకురాగానే డీజీపీ,సీపీతో మాట్లాడినట్లు చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తరపున అమ్మవార్లకు స్వాగతంగా సాయంత్రం ఫైరింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఆచారం భక్తుల విశ్వాసానికి ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని తెలిపారు.ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కింది స్థాయి ప్రజలకు సమర్థవంతంగా చేరాలని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే శక్తి ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతర చైర్మన్ జక్కుల ఐలయ్య, సర్పంచ్ జలి ప్రమోద్ రెడ్డి,మండల అధ్యక్షుడు చిట్టింపెల్లి ఐలయ్య, మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కేతిరి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు,అదరి రవీందర్,డబ్బా శంకర్, నాగరాజు,వలేపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీసుల పటిష్ట పోలిసింగ్... నేరాలకు కళ్లెం

### * అంతర్రాష్ట్ర ముఠాల అరెస్టులతో గణనీయంగా తగ్గిన చోరీలు





**సైబరాబాద్, జనవరి 29 (సిటీటైమ్స్):**

సైబరాబాద్ పోలీసుల పటిష్ట పోలిసింగ్, నిరంతర నిఘా కారణంగా చైన్‌స్నాచింగ్‌లు, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, ఆలయాల్లో చోరీలు వంటి నేరాలు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది గణనీయంగా తగ్గాయని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు. వాహనాల అపహరణ జరిగిన వెంటనే కేసులు నమోదు చేసి, సాంకేతిక ఆధారాల విశ్లేషణతో పాటు పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి తక్షణమే అరెస్టులు చేస్తున్నట్లు వెల్లడించారు. అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూడా అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను చాకచక్యంగా అదుపులోకి తీసుకుంటున్నామని చెప్పారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాను కర్ణాటకలోని బీదర్‌లో అరెస్ట్ చేయగా, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కిలోల వెండి దొంగిలించిన ముఠాను రాజస్థాన్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన ఢిల్లీకి చెందిన ముఠాను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖజానా జ్యువెలరీస్ దోపిడీ కేసులో పూణే, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, బీహార్ తదితర రాష్ట్రాల్లో గాలించి నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. జీడిమెట్లలో జరిగిన ఏటీఎం దొంగతనానికి సంబంధించిన అంతర్రాష్ట్ర ముఠాను హర్యానాలోని మేవాడ్ ప్రాంతంలో పట్టుకున్నామని, కేపీహెచ్‌బీ పరిధిలోని ఓ ఆలయంలో జరిగిన చోరీ కేసులోనూ ముఠాను అరెస్ట్ చేసి దేవాలయానికి చెందిన సొత్తును రికవరీ చేసినట్లు వివరించారు. అంతర్రాష్ట్ర నేరస్తులు ఎక్కడ దాక్కున్నా వారిని గుర్తించి అరెస్ట్ చేయడమే సైబరాబాద్ పోలీసుల పనితీరుకు నిదర్శనమని డీసీపీ పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ధన-మాన-ఆస్తి రక్షణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానస్పద కదలికలు కనిపిస్తే వెంటనే 100, 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# చైనా మాంజాపై కూకట్‌పల్లి జోన్ పోలీసుల ఉక్కుపాదం

### * 56 షాపులపై రైడ్లు... 5 కేసులు నమోదు, అవగాహన కార్యక్రమాలు





**సైబరాబాద్, జనవరి 29 (సిటీటైమ్స్):**

పర్యావరణానికి, పక్షులకు, ద్విచక్ర వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ప్రాణహాని కలిగిస్తున్న నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జోన్ పోలీసులు గురువారం విస్తృత స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలోని బాలానగర్, అల్లాపూర్, మియాపూర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాదాపూర్ పరిధిలో 11 షాపులు, రాయదుర్గం పరిధిలో 15 షాపులు, కేపీహెచ్‌బీ పరిధిలో 11 షాపులు, మియాపూర్ పరిధిలో 6 షాపులు, కూకట్‌పల్లి పరిధిలో 8 షాపులు, బాలానగర్ పరిధిలో 4 షాపులు, అల్లాపూర్ పరిధిలో ఒక షాపులో తనిఖీలు నిర్వహించగా, మొత్తం 56 షాపులపై రైడ్లు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. జోన్ వ్యాప్తంగా మొత్తం 30 గాలిపటాల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వారిపై 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇందులో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, అల్లాపూర్ పరిధిలో ఒక కేసు, మాదాపూర్ పరిధిలో ఒక కేసు నమోదయ్యాయి. కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూకట్‌పల్లి జోన్ వ్యాప్తంగా 9 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్ధిక్‌నగర్, అయ్యప్ప సొసైటీ, కావూరిహిల్స్, కుమ్మరి బస్తీ ప్రాంతాల్లో, రాయదుర్గం పరిధిలో మణికొండ, ఆంజనేయనగర్, ఖాజాగూడ, రాజీవ్‌నగర్, మధురానగర్, ప్రసాంతి హిల్స్ కాలనీల్లో, కేపీహెచ్‌బీ పరిధిలో నాల్గో ఫేజ్, ఏడో ఫేజ్, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్, తులసీనగర్, అడ్డగుట్ట, రామకృష్ణాపురం గ్రౌండ్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. అలాగే మియాపూర్ పరిధిలో పైప్‌లైన్ రోడ్, మదీనాగూడ, పాత మియాపూర్, మియాపూర్ మై నగర్ ప్రాంతాల్లో, కూకట్‌పల్లి పరిధిలో శాంతినగర్-కూకట్‌పల్లి ప్రాంతంలో, బాలానగర్ పరిధిలో రాజు కాలనీ, గౌతమ్‌నగర్ ప్రాంతాల్లో, అల్లాపూర్ పరిధిలో గాయత్రినగర్, పార్థీవనగర్, వీరన్ననగర్ ప్రాంతాల్లో రైడ్లు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు, విద్యార్థులకు చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా వేలాడుతున్న మాంజా దారాలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహకారంతో తొలగించినట్లు పోలీసులు తెలిపారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కూకట్‌పల్లి జోన్ డీసీపీ ప్రజలను కోరారు.

# క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల వికాసం



**పటాన్‌చెరు, జనవరి 29 (సిటీటైమ్స్):**
పటాన్చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ డే కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. గెలుపు ఓటములు ఫలితాలు మాత్రమేనని, క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే అసలైన విజయమన్నారు. ఈ కార్యక్రమంలో MEO నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జోసం బాబు, సెల్వన్ ఫాదర్, పృధ్విరాజ్, ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**అమీన్పూర్ , జనవరి 29 (సిటీటైమ్స్):**

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఖాజిపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు రాజేశ్వరి మహేందర్‌తో పాటు కంజర్ల జగన్, కంజర్ల మహేష్, గద్దె ప్రణీత్, నరేందర్, గౌతమ్ మరియు వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# ప్రతి ఇంటికి కేంద్ర పథకాలే లక్ష్యం

### బీజేపీ 33వ వార్డ్ అభ్యర్థి గా బచ్చు సౌజన్య నామినేషన్ వేశారు



**వనపర్తి సిటీ టైమ్స్ జనవరి 29**



మున్సిపల్ ఎన్నికల లో భాగంగా వనపర్తి 33వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బచ్చు సౌజన్య (భర్త బచ్చు రాము) బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి సౌజన్య మాట్లాడుతూ.. గత పాలకులు, మున్సిపల్ కౌన్సిలర్ల నిర్లక్ష్యం వల్ల వార్డు అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రుణాలు, ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను వార్డులోని ప్రతి నిరుపేద కుటుంబానికి నేరుగా అందేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, గట్టు హిందు వాహిని అరుణ్, ఆర్యవైశ్య సంఘం నేతలు బచ్చు వెంకటేష్, ఎలిశెట్టి వెంకటేష్, ఏపూరి శ్రీనివాసులు, గోవిందు, జయంతి శ్రీనివాసులు మరియు బీజేపీ కార్యకర్తలు జ్ఞానేశ్వర్, బాలయ్య, సరోజ, కవిత, సత్తి అనిల్ గౌడ్, అర్జున్, చంటి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు

## ముల్కనూరు సమ్మక్క జాతరలో ఏసిపి కాల్పులు



**భీమదేవరపల్లి, జనవరి 29 ( సిడి టైమ్స్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా గురువారం రాత్రి కాజీపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి గాలిలోకి కాల్పులు జరిపిన అనంతరం కోయ పూజారులు సమ్మక్కను గద్దె పై నిలోకొచ్చారు. సమ్మక్క జాతరలో పోలీసులు జాతర సందర్భంగా సమ్మక సారలమ్మలకు సంఘీభావంగా పోలీసు అధికారులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరపడం భక్తులను ఆకట్టుకుంది

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి:కలెక్టర్ ఆదర్శ సురభి






**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 29**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పెబ్బేరులోని మున్సిపల్ కార్యాలయం, కొత్తకోటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. అనంతరం హెల్ప్ డెస్క్‌లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టిపోల్' (TPoll) వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్ ని చూపించాలని సూచించారు.

**కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన,,,,,,,**

పెబ్బేరు పురపాలికకు సంబంధించి పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల, కొత్తకోట పురపాలికకు సంబంధించి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ (Distribution), సేకరణ (Reception) మరియు ఓట్ల లెక్కింపు (Counting) కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు ఇతర రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మత్స్య గిరింద్రుని కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి "పొన్నం"






**మత్స్య గిరింద్రుని కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి "పొన్నం"**
**ఏళ్ల తరబడిగా ఈ దేవస్థానానికి వస్తూనే ఉన్నా!**
**మత్స్య గిరింద్రుని ఆలయాన్ని మరింతగా తీర్చిదిద్దుతా!**
**దర్శనానంతరం మీడియాతో మాట్లాడిన పొన్నం ప్రభాకర్**

**హుజురాబాద్ జనవరి 30**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

దక్షిణ భారతదేశంలోనే కాకుండా.. మొత్తంగా ఈ దేశంలోనే ఎక్కడా లేని మత్స్య గిరింద్రుని ఆలయం తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోగల హుజురాబాద్ పాత తాలూకా శివారులోని కొత్తగట్టు ప్రాంతంలో ఉండడం తెలుగు వారందరికీ గర్వకారణమని.. తాను కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగం నాయకుడిగా ఉన్న కాలంలో.. పార్లమెంటు సభ్యుడుగా పనిచేసిన సమయంలో ప్రతి జాతరకు కొత్తగట్టు సన్నిధికి రావడం మరచిపోలేని విషయమని.. రాష్ట్ర మంత్రిగా.. కరీంనగర్ శాసనసభ్యునిగా... హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ కొత్తగట్టు జాతరకు మాత్రం వస్తూనే ఉన్నానని... మత్స్య గిరింద్రుని సన్నిధిలో గడిపిన క్షణాలు జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కొత్తగట్టుగుట్టపై ఈరోజు అనగా గురువారం వేలాదిమంది భక్తజనుల కోలాహలం మధ్య.. భాజా భజంత్రీల మధ్య... వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో అంగరంగ వైభవంగా జరగడం అందరి దృష్టిని విశేషంగా ఆకర్షించింది. హుజురాబాద్ జమ్మికుంట ఎల్కతుర్తి భీమదేరుపల్లి హుస్నాబాద్ చిగురుమామిడి సైదాపూర్ శంకరపట్నం కరీంనగర్ మానకొండూర్ జమ్మికుంట వీణవంక తదితర మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు.. అలాగే మత్స్య గిరింద్రుని దర్శనం కోసం వచ్చిన అశేష భక్తజనులు మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నట్లు తెలియడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జాతర సందర్భంగా కొత్తగట్టు గుట్టపై శోభాయమైన రీతిలో ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా చైర్మన్ కోరం రాజిరెడ్డి ఆధ్వర్యంలో తీర్చిదిద్దడం జరిగిందని మంత్రి అనుచరుడు.. ఉప్పుగళ్ల మల్లారెడ్డి విలేకరులకు తెలిపారు. కాగా మత్స్య గిరింద్రుని సన్నిధికి విచ్చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ను వేద పండితులు సాదరంగా గుళ్లోకి ఆహ్వానించి వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి ఆశీస్సులు అనుగ్రహం అందజేశారు. ఈ సందర్భంగా మొక్కులు సమర్పించుకున్న మంత్రి కొంతసేపు ఆలయంలోనే ప్రశాంతంగా గడిపారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులతో.. పూజారులతో.. ఆలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ తదితరులతో దేవస్థాన సమస్యల గురించి.. చేయవలసిన అభివృద్ధి పనుల గురించి... ఆలయ బాగోగుల గురించి మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ లో యూత్ లీడర్ గా.. ఎన్ ఎస్ యు ఐ విభాగం రాష్ట్ర నాయకునిగా పనిచేసిన సమయంలో.. పార్లమెంటు సభ్యునిగా కొనసాగిన తరుణంలో ఇలా ఎప్పుడు కూడా కొత్తగట్టు జాతరకు వస్తూనే ఉన్నానని.. ఈ స్వామివారి పట్ల తనకు అమితమైన భక్తి.. ఆరాధన ఉన్నదని.. ఇక్కడ గడిపే క్షణాలు జీవితంలో మర్చిపోలేకుండా గుర్తుకు వస్తుంటాయని పొన్నం తన మనసులోని భావాలను వ్యక్తీకరించారు. పార్లమెంటు సభ్యునిగా ఈ ఆలయ అభివృద్ధి కోసం తాను కొత్త మేరకు కృషి చేయడం జరిగిందని.. దాతలు.. గ్రామస్తులు ముందుకు వచ్చి తనకు సహకరించినట్లయితే ప్రభుత్వం నుండి అవసరమైన నిధులను మంజూరు చేయించి కొత్తగట్టు మత్స్య గిరింద్ర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా... జాతర కోసం వేలాదిమంది భక్తులు తరలివచ్చిన సందర్భంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి మంత్రిగా తన వంతు కృషి తప్పకుండా చేస్తానని ఈ సందర్భంగా మీడియా సమక్షంలో మంత్రి హామీ ఇచ్చారు. హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో వరంగల్ కరీంనగర్ హైవే మీద.. కొత్తగట్టు శివారులో.. పచ్చని పంట పొలాల మధ్య.. అందమైన గుట్టల సముదాయాల మధ్య కొలువుదీరి వేలాదిమంది ప్రయాణికులను.. ప్రజలను నిత్యం ఆకర్షిస్తున్న మత్స్య గిరింద్రుని పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దునట్లయితే ఈ ప్రాంతానికి మరింత శోభ చేకూరే అవకాశం ఉందని మంత్రి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేగా.. రాష్ట్ర మంత్రిగా.. హైదరాబాద్ సిటీ ఇన్చార్జి మంత్రిగా బిజీగా ఉన్నప్పటికీ స్వామివారి పట్ల తనకున్న అపారమైన అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు జరిగిన మత్స్య గిరింద్రుని కళ్యాణోత్సవానికి స్వయంగా హాజరై స్వామి వారి ఆశీస్సులను పొందడం మహా ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకొని చైర్మన్ మల్లారెడ్డి పకడ్బందీ ఏర్పాట్లు చేశారని ఉప్పుగళ్ల మల్లారెడ్డి విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో మల్లారెడ్డి తో పాటు శంకరపట్నం మండలం మాజీ జెడ్పిటిసి తాడికల్స్ శ్రీనివాస్.. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్య గౌడ్.. ఉపాధ్యక్షులు నాంపల్లి తిరుపతి.. కొత్తగట్టు ప్రస్తుత సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి తదితరులతో పాటు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు.. సీనియర్ నాయకులు.. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాగా శేషం మురళీధరాచార్యులు.. శేషం మాధవాచార్యులు.. శేషం కేశవాచార్యులు.. శేషం శేషాచార్యులు.. శేషం భాస్కరాచార్యులు తదితరులు మంత్రి సమక్షంలో జరిగిన కళ్యాణోత్సవం సందర్భంగా భక్తజనులు ఆకట్టుకునే రీతిలో మంత్రోచ్చారణలు చేసి అభినందనలు అందుకున్నారు. కొత్తగట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే సుధాకర్ ( ఈవో ) జాతరలో భక్తజనులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అనుక్షణం పర్యవేక్షిస్తున్నట్లు చైర్మన్ రాజిరెడ్డి.. కాంగ్రెస్ నేత ఉప్పుగళ్ల మల్లారెడ్డి వెల్లడించారు.

# "స్వామి"వారి సన్నిధిలో తన్మయత్వంతో పరవశిస్తున్న "భక్తజనులు"

**మత్స్య గిరింద్రుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే "కవ్వంపల్లి"**
**మంత్రితో చర్చించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా :**
**ఎమ్మెల్యే సత్యనారాయణ**

**హుజురాబాద్ జనవరి 30**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో చర్చించి కొత్తగట్టు ఆలయానికి ఎలాంటి వసతులను కల్పించవలసి ఉన్నదో.. ఆ విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళతానని.. భవిష్యత్తులో ఈ ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం తప్పకుండా చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత.. మానకొండూర్ శాసనసభ్యులైన కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని శంకరపట్నం మండలం కొత్తగట్టు శివారులో వెలసిన మత్స్యగిరింద్రుని సన్నిధిలో గురువారం జరిగిన కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నని ఆలయ అర్చకులు సాదరంగా లోనికి ఆహ్వానించి స్వామి వారి ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి తన మొక్కులను సమర్పించుకున్న అనంతరం ఆలయ పరిసరాలను స్వయంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఆలయ సన్నిధిలో గడిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్య గిరింద్రుని ఆలయం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాదు.. దేశంలోనే ఇలాంటి ఆలయం ఉన్న దాఖలాలు లేకపోవడం గమనించవలసిన విషయం అన్నారు. ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి.. పాలకవర్గ సభ్యులతో కలిసి ఈ పర్యాయం జాతర కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం పట్ల కవంపల్లి హర్ష వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం వివిధ రకాల హోటళ్లను ఏర్పాటు చేయడం.. మంచినీటి సౌకర్యానికి ఇబ్బందులు లేకుండా చూడడం.. సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు వెన్నెల కాంతులు విరజిమ్మే రీతిలో విద్యుత్ దీపాలను నెలకొల్పడం.. వాహనదారుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం వంటి వసతులు భక్తులకు ఇబ్బందులు లేకుండా తోడ్పడుతున్నాయని ఎమ్మెల్యే కితాబ్ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత.. కొత్తగట్టు గ్రామానికి చెందిన ఉప్పుగళ్ల మల్లారెడ్డి.. ప్రస్తుత సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి తదితరులు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి ని సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ పౌర్ణమి రోజున జరగబోయే జాతరలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కవ్వంపల్లి ఆలయ చైర్మన్ రాజిరెడ్డిని కోరారు. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



## మారుతీ సుజుకీ లాభం రూ.3,879 కోట్లు

మారుతీ సుజుకీ ఇండియా, డిసెంబరు త్రైమాసికంలో రూ.3,879 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే కాల లాభం రూ.3,727 కోట్లతో పోలిస్తే ఇది 4% అధికం. కొత్త లేబర్ కోడ్ అమలు కోసం రూ.594 కోట్ల ఏక కాల కేటాయింపు జరపడం వల్ల, నికర లాభంపై ప్రభావం చూపినట్లు సంస్థ తెలిపింది. కార్యకలాపాల మొత్తం ఆదాయం రూ.38,764 కోట్ల నుంచి రూ.49,904 కోట్లకు చేరింది. కంపెనీ గతంలో ఎన్నడూ లేనంత అధికంగా, సమీక్షా త్రైమాసికంలో 5,64,669 కార్లను దేశీయ విపణిలో విక్రయించింది. ఏడాది క్రితం ఇదే కాలంలో విక్రయించిన 4,66,993 కార్ల కంటే ఇవి 97,676 అధికం. పెరిగిన విక్రయాల్లో చిన్న కార్లే 68,328 ఉన్నాయి. వీటిపై జీఎస్‌టీ 28% నుంచి 18 శాతానికి తగ్గడం ఇందుకు కారణం.

సమీక్షా త్రైమాసికంలో మొత్తం విక్రయాలు 6,67,769 (ఎగుమతులు 1,03,100)కు చేరాయి. 2024-25 ఇదే కాలంలో మొత్తం విక్రయాలు 5,66,213 (ఎగుమతులు 99,220) మాత్రమే. స్టాండలోన్ ప్రాతిపదికన కంపెనీ త్రైమాసిక నికర విక్రయాలు రూ.36,802 కోట్ల నుంచి రూ.47,534 కోట్లకు చేరాయి. నికర లాభం రూ.3,659 కోట్ల నుంచి రూ.3,794 కోట్లకు పెరిగింది.




## భగ్గుమన్న పసిడి ధర! ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరిక



గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 221.69 పాయింట్ల (0.27 శాతం) లాభంతో.. 82,566.37 వద్ద, నిఫ్టీ 76.15 పాయింట్ల (0.30 శాతం) లాభంతో 25,418.90 వద్ద నిలిచాయి.హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్, పరాస్ పెట్రోఫిల్స్ లిమిటెడ్, క్యూబెక్స్ ట్యూబింగ్స్ లిమిటెడ్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, జింకుశల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. తారా చంద్ ఇన్‌ఫ్రాలాజిస్టిక్ సొల్యూషన్స్ లిమిటెడ్, డిజికాంటెంట్ లిమిటెడ్, ఫైవ్-స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్, సువిధా ఇన్ఫోసర్వ్ లిమిటెడ్, జిందాల్ డ్రిల్లింగ్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థలు నష్టాల జాబితాలో చేరాయి.

# ఆర్థిక సర్వే 2025-26.. ముఖ్యాంశాలు




దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు (జనవరి 29, 2026) పార్లమెంటులో 'ఆర్థిక సర్వే 202526' పత్రాన్ని ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు దిక్సూచిగా నిలిచే ఈ సర్వే భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని విశ్లేషించింది. కాసేపట్లో భారత ప్రధాన ఆర్థిక సలహాదారు (CEA) వి.అనంత నాగేశ్వరన్ మీడియా సమావేశం నిర్వహించి కీలక అంశాలను వివరించనున్నారు.

ఆర్థిక వృద్ధి అంచనాలు: సంస్కరణల ప్రభావం

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తుందని సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది.

202526 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 7.4% గా ఉంటుందని ముందస్తు అంచనాలు పేర్కొన్నాయి.

202627 ఆర్థిక సంవత్సరంలో బలమైన స్థూల ఆర్థిక అంశాలు, వరుస నియంత్రణ సంస్కరణల వల్ల జీడీపీ వృద్ధి 6.8% నుంచి 7.2% మధ్య ఉండొచ్చని సర్వే అంచనా వేసింది.

'ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య స్థిరమైన వృద్ధి కీలకం. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్త అవసరం, కానీ నిరాశావాదం అక్కర్లేదు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. ఆహార ధరల ఒత్తిడి తగ్గింది' అని సర్వేలో పేర్కొన్నారు.

'మేక్ ఇన్ ఇండియా 2.0'పై దృష్టి కేంద్రీకరించి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు.

డిజిటల్ ఎకానమీ..డిజిటల్ పేమెంట్లు, ఫిన్‌టెక్, AI వినియోగం వేగంగా పెరుగుతూ, భారత్‌ను ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా మలుస్తోందన్నారు.

సౌర, వాయు, హైడ్రజన్ వంటి గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించి, స్థిరమైన వృద్ధికి అనుకూలంగా పాలసీ మద్దతు కొనసాగుతోందని చెప్పారు.

మానవ కేంద్రిత సంస్కరణలు.. సాంకేతిక వినియోగాన్ని విస్తరించడంలో కూడా, సంక్షేమాన్ని కాపాడే విధంగా సంస్కరణలు పూర్తిగా మానవ కేంద్రితంగానే ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ప్రపంచంలో భారత స్థానం..భారతాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు "ఆశాకిరణం"గా వర్ణిస్తూ, గ్లోబల్ పెట్టుబడులు, దృష్టి భారత్‌వైపు మళ్లుతున్నాయని పేర్కొన్నారు.

ఇదిలాఉండగా, డిసెంబరులో వినియోగదారుల ధరల సూచీ (CPI) ఆధారిత ద్రవ్యోల్బణం 2% వద్ద ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. ఇది కేంద్రం నిర్దేశించిన 4% లక్ష్యం కంటే చాలా తక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నామమాత్రపు జీడీపీ వృద్ధి 8% వద్ద ఉండొచ్చని అంచనా.

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గుర్తుంచుకోవాల్సిన తేదీలు..

జనవరి 29: ఆర్థిక సర్వే 202526 సమర్పణ.

ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్ 2026 ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్.

ఏప్రిల్ 2: బడ్జెట్ సమావేశాల ముగింపు.

## వొడాఫోన్‌కు తగ్గిన నష్టాలు

టెలికం సేవల సంస్థ వొడాఫోన్ ఐడియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో (క్యూ3) రూ.5,286 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నష్టం రూ.6,609 కోట్లతో పోల్చితే సుమారు 20 శాతానికి పైనే తగ్గింది. ఆదాయం ఇదే కాలంలో రూ.11,117 కోట్ల నుంచి రూ.11,323 కోట్లకు పెరిగింది. ఒక్కో యూజర్ నుంచి సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) 7.3 శాతం పెరిగి రూ.186కు చేరింది. అంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఇది రూ.173గా ఉంది. కంపెనీ మొత్తం రుణ భారం రూ.2.09 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో బ్యాంక్‌లకు రూ.4,424 కోట్ల బకాయి పడగా, స్పెక్ట్రమ్‌కు సంబంధించి వాయిదా పడిన చెల్లింపులు రూ.1.24 లక్షల కోట్లు ఉన్నాయి.




## ఉత్పత్తిలో కైలాక్ రికార్డ్: అమ్మకాల్లో..



స్కోడా ఇండియా డిసెంబర్ 2024లో కైలాక్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు తాజాగా తన 50,000వ కారును చకన్ ప్లాంట్‌లో విడుదల చేశారు. ఇది ఉత్పత్తిలో అరుదైన మైలురాయిని సూచిస్తుంది.స్కోడా కంపెనీ అమ్మకాలు పెరగడానికి కైలాక్ దోహదపడింది. ఈ కారుకు డిమాండ్ పెరగడంతో కంపెనీ చకన్ ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని 30 శాతం పెంచింది. దీనికి కేవలం ఇండియన్ మార్కెట్లో మాత్రమే కాకుండా.. అంతర్జాతీయ మార్కెట్లో కూడా మంచి డిమాండ్ ఉంది. కాగా ఇది భారతదేశంలో 2025 డిసెంబర్ ప్రారంభం నుంచి 40వేల యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది.స్కోడా కైలాక్ 1.10 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ద్వారా 115 హార్స్ పవర్, 178 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తోంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది. ఇది క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్ ప్లస్ మరియు ప్రెస్టీజ్ అనే నాలుగు ప్రధాన వేరియంట్లలో ఏడు రంగు ఎంపికలలో అందుబాటులో ఉంది.స్కోడా కైలాక్ ధర రూ. 7.89 లక్షలతో (ఎక్స్ షోరూమ్) ప్రారంభమవుతుంది. ఇది 17 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందిన ఈ ఎస్‌యూవీ డ్యూయల్ డిజిటల్ స్క్రీన్‌లు, పవర్డ్ డ్రైవర్ సీట్, లెథెరెట్ అప్హోల్స్టరీ, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, యాంబియంట్ లైటింగ్, సిక్స్‌స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ పొందుతుంది.ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్ విత్ ఈబీడీ, ట్రాక్షన్ కంట్రోల్ ప్రోగ్రామ్, ఇసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంటింగ్ పాయింట్‌లు, హెడ్‌రెస్ట్‌లు, త్రీ పాయింట్ సీట్ బెల్ట్ వంటి సేఫ్టీ ఫీచర్స్ కూడా కైలాక్ కారులో అందుబాటులో ఉన్నాయి. 189 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్ కలిగిన ఈ కారు బూట్ స్పేస్ 1265 లీటర్ల వరకు ఉంటుంది.

## 'సెప్టెంబర్ నుంచి మేడిన్ ఇండియా సీ295ల డెలివరీ'



హైదరాబాద్: దేశీయంగా తయారు చేసిన సీ295 మిలిటరీ రవాణా విమానాల డెలివరీలను ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి అందించనున్నట్లు విమానయాన దిగ్గజం ఎయిర్‌బస్ హెడ్ (డిఫెన్స్, స్పేస్-భారత్, దక్షిణాసియా) వెంకట్ కె. తెలిపారు.ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కి మొత్తం 56 విమానాలను అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు స్పెయిన్లో తయారు చేసిన 16 విమానాలను సరఫరా చేసినట్లు వివరించారు. 2031 నాటికి మరో 40 విమానాలను అందించాల్సి ఉందని చెప్పారు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టం (టీఏఎస్ఎల్) భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ వీటిని తయారు చేస్తోంది. తెలంగాణలోని ఆదిభట్లలో కొంత భాగాన్ని, వదోదరలో తుది అసెంబ్లింగ్ చేసి వీటిని అందించనుంది. విమానానికి సంబంధించి 14,500 పైచిలుకు విడిభాగాల్లో 13,500 పైగా విడిభాగాలను ఇక్కడే తయారు చేస్తున్నట్లు వెంకట్ చెప్పారు.

## రియల్‌మీ కొత్త స్మార్ట్‌ఫోన్: 10,001 mAh బ్యాటరీతో..




స్మార్ట్‌ఫోన్ వినియోగదారులతో చాలామందికి ఎదురయ్యేది ఛార్జింగ్ సమస్యే. దీనికి చెక్ పెట్టడానికి రియల్‌మీ (Realme) లేటెస్ట్ ఫోన్ లాంచ్ చేసింది. ఇది ఏకంగా 10,001 mAh బ్యాటరీతో వస్తుంది. దీని ధర ఎంత?, డెలివరీలు ఎప్పుడు అనే విషయాలు ఈ కథనంలో చూసేద్దాం.రియల్‌మీ లాంచ్ చేసిన ఎక్కువ బ్యాటరీ పవర్ కలిగిన స్మార్ట్‌ఫోన్ పేరు 'పీ4 పవర్ 5జీ'. ఇది 6.78 అంగుళాల 4డి కర్వ్□ అమోలెడ్ డిస్‌ప్లే, 144 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ & 6500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 అల్ట్రా ప్రాసెసర్‌తో 12 జిబి వరకు ర్యామ్ మరియు 256 జిబి స్టోరేజ్‌తో లభించే ఈ స్మార్ట్‌ఫోన్ ఫిబ్రవరి 5 నుంచి అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. ట్రాన్స్‌ఆరెంజ్, ట్రాన్స్‌సిల్వర్, ట్రాన్స్‌బ్లూ ఎంపికలలో లభించే రియల్‌మీ పీ4 పవర్ 5జీ మొబైల్.. 8 జీబీ/ 128 జీబీ ధర రూ. 25,999 నుంచి ప్రారంభమవుతుంది. 8 జీబీ / 256 జీబీ ధర రూ. 27,999 & 12 జీబీ / 256 జీబీ ధర రూ. 30,999. ఇది పెద్ద బ్యాటరీ కలిగి ఉన్నప్పటికీ.. 219 గ్రాముల బరువు ఉంటుంది. ఈ ఫోన్ 80W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.



## బంగారం కొనొద్దు.. విలియం లీ హెచ్చరిక!



2025 జనవరిలో రూ. 78వేలు వద్ద ఉన్న బంగారం ధర 2026 జనవరికి రూ. 1.78లక్షలు క్రాస్ చేసింది. ఏడాది కాలంలో లక్ష రూపాయలు పెరిగిందన్న మాట. గోల్డ్ రేటు రోజు రోజుకి పెరుగుతున్న తీరు చూసి పసిడి ప్రియులలో కూడా ఒకింత భయం మొదలైంది. ఇది వరకు ఎప్పుడూ లేనంతగా.. పెరిగిపోతుండడంతో రాబోయే రోజుల్లో గోల్డ్ కొనడానికి సాధ్యమవుతుందా అని ఆలోచిస్తున్నారు. బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీన్ని చూసి చాలామంది గోల్డ్ కొనుగోలు చేయడానికి ఎగబడుతున్నారు. రేట్ల పెరుగుదల విషయంలో ప్రజలు గాబరాపడాల్సిన అవసరం లేదు. పెరిగిన ధరలకు కారణం.. ప్రపంచ రాజకీయ, సామాజిక పరిస్థితులే అని గ్లోబల్ ఎకనామిక్ అడ్వైజర్స్ చీఫ్ ఎకనామిస్ట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ 'విలియం లీ' పేర్కొన్నారు. పసిడి ధరల పెరుగుదలను లీ.. నీటి బుడగ (బబుల్)తో పోల్చారు. ఈ బుడగ ఎప్పుడైనా పగిలిపోయే అవకాశం ఉంది. అంటే గోల్డ్ రేటు ఏ సమయంలో అయినా భారీగా తగ్గిపోతుందని అన్నారు. కాబట్టి ధరలు పెరుగుతున్నాయి, భవిష్యత్తులో బంగారం దొరకదేమో అని ఎగబడి బంగారం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని హెచ్చరించారు. కొన్ని సంస్థలు ఇచ్చే రిపోర్ట్స్ కూడా ప్రజలను భయపెడుతున్నాయి. ఇదంతా ఒక ట్రాప్ అని విలియం లీ పేర్కొన్నారు. కొన్ని పెద్ద సంస్థలు, ఇన్వెస్టర్లు తమ దగ్గర ఉన్న బంగారాన్ని ఎక్కువ ధరకు విక్రయించుకోవడానికి ఇలా చేస్తుంటారని ఆయన అన్నారు. ఎప్పుడైతే ఒక వస్తువుకు డిమాండ్ పెరుగుతుందో.. దాని ధర కచ్చితంగా పెరుగుతుంది. కానీ బంగారం విషయంలో మాత్రం లండన్, న్యూయార్క్ వంటి దేశాల్లోని కొన్ని పెద్ద బ్యాంకులు ఫిక్స్ చేస్తాయని ఆరోపించారు.1980లో బంగారం ధరలు ఊహకందని రీతిలో పెరిగాయి. ఈ సమయంలో కూడా చాలామంది ప్రజలు గోల్డ్ కొనడానికి ఎగబడ్డారు. కొన్ని రోజుల తరువాత గోల్డ్ రేటు 57 శాతం పడిపోయింది. 2011లో కూడా ఇలాగే జరిగింది. ఇప్పుడు (2026) కూడా ఇదే రిపీట్ అవుతుందని ఆయన అన్నారు. కాబట్టి రేటు పెరిగిందని కొనేయకండి. కొన్ని రోజులు వేచి చూడండి. తప్పకుండా.. బంగారం ధర తగ్గుతుందని చెప్పారు.



సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

## మళ్లీ మూడు చిత్రాలతో



ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది.

# అగ్ర హీరోల సినిమాల్లో ఛాన్స్ వస్తుందనుకున్నా.. కానీ: ఐశ్వర్యా రాజేశ్

అందం కన్నా అభినయానికి ప్రాధాన్యమిచ్చే హీరోయిన్లలో ఐశ్వర్యా రాజేశ్ (Aishwarya Rajesh) ఒకరు. అలా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకూ కేరాఫ్‌గా నిలిచారు. 'సంక్రాంతికి వస్తున్నాం' (Sankranthiki Vasthunam)లో వెంకటేశ్‌కు భార్యగా.. భాగ్యలక్ష్మి పాత్రతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీంతో, ఐశ్వర్య కెరీర్ పూర్తిగా మారిపోతుందన్న చర్చ సినీ వర్గాల్లో సాగింది. ఇకపై పెద్ద చిత్రాల్లో అవకాశాలు సొంతం చేసుకుంటారన్న టాక్ వినిపించింది. కానీ, వాస్తవానికి అలా జరగలేదు. అగ్ర హీరోల సినిమా ఛాన్స్‌లు పెద్దగా రాలేదు. స్వయంగా ఐశ్వర్యనే లేటెస్ట్ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించడం గమనార్హం.తనకు నచ్చిన పాత్రల్లో నటిస్తూ ఆనందంగా ఉన్నానని చెప్పిన ఐశ్వర్య.. 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వరుస అవకాశాలొస్తాయని, పెద్ద హీరోల చిత్రాల్లో నటించే ఛాన్స్ వస్తుందని ఆశించానని పేర్కొన్నారు. 'హీరోయిన్‌గా ఐశ్వర్య చేయగలదా?' అని టాలీవుడ్ దర్శకులు, హీరోలు అనుకుంటున్నారేమో అని తాను భావిస్తున్నట్లు ఐశ్వర్య తెలిపారు. అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోయినా.. తన వద్దకు వచ్చిన కథా బలమున్న సినిమాలతో సంతోషంగా ఉన్నానన్నారు. కెరీర్ ప్రారంభంలోనే 21 ఏళ్ల వయసులో ఇద్దరు పిల్లల తల్లిగా నటించానన్న (కాకా ముట్టైలో) విషయాన్ని గుర్తుచేసుకుంటూ.. తాను ఎలాంటి రోల్ ప్లే చేసేందుకైనా సిద్ధమన్నారు.'సిరాయ్'.. రూ.3కోట్లతో తీస్తే రూ.30 కోట్లు వసూలు చేసిన క్రైమ్ డ్రామా ఎలా ఉంది?

'రెండు జెళ్ల సీత' (1983)లో ఒక హీరో అయిన రాజేశ్ కుమార్తె ఈ ఐశ్వర్య. చెన్నైలో పుట్టి, పెరిగిన ఆమె నటిగా కోలీవుడ్‌లోనూ కెరీర్ ప్రారంభించారు. తమిళంలో తాను నటించిన హిట్ మూవీ 'కనా' రీమేక్ 'కౌసల్య కృష్ణమూర్తి'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్', 'టక్ జగదీష్' తదితర చిత్రాల్లో నటించినా.. 'సంక్రాంతికి వస్తున్నాం'తో కమర్షియల్‌గా తొలి హిట్ అందుకున్నారు. ప్రస్తుతం 'ఓ.. సుకుమారి'లో నటిస్తున్నారు. ఇందులో తిరువీర్ హీరో. మరోవైపు, కోలీవుడ్‌లోనూ బిజీగా ఉన్నారు.



# 'సిరై'.. రూ.3కోట్లతో తీస్తే రూ.30 కోట్లు వసూలు చేసిన క్రైమ్ డ్రామా ఎలా ఉంది?



**తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు పరిచయమున్న నటుడు విక్రమ్ ప్రభు. వైవిధ్యమైన కథలతో అలరించే ఆయన నటించిన 25వ చిత్రం 'సిరై'. తమిళంలో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఈ సినిమా ఎలా ఉంది? ఎలాంటి థ్రిల్‌ని పంచింది?**

**కథేంటంటే..**

శ్రీనివాస్ (విక్రమ్ ప్రభు) ఏఆర్ హెడ్ కానిస్టేబుల్. భార్య మేరీ కూడా పోలీస్ కానిస్టేబుల్‌గానే పని చేస్తుంటుంది. ఎస్కార్ట్ డ్యూటీలో ఓ ఖైదీ తప్పించుకునే ప్రయత్నం చేయడంతో తుపాకీతో అతడిని కాలుస్తాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు, అతడితో ఉన్న పోలీసులపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారు. అనుకోని పరిస్థితుల్లో అబ్దుల్ రవూఫ్ (అక్షయ్ కుమార్) అనే రిమాండ్ ఖైదీని కోర్టులో హాజరు పరిచే డ్యూటీ చేయాల్సి వస్తుంది. ఈ క్రమంలో అబ్దుల్ కనిపించకుండా పోతాడు. ఉదయాన్నే కోర్టులో హాజరు పరచాల్సిన ఖైదీ పోలీసు తుపాకీతో సహా తప్పించుకుని పారిపోతాడు. ఈ ఘటనతో శ్రీనివాస్, అతడితో ఉన్న కానిస్టేబుళ్లు ఏం చేశారు?అబ్దుల్ వారికి దొరికాడా? అసలు అబ్దుల్ చేసిన నేరం ఏంటి? అన్నది తెలియాలంటే ఈ చిత్రం చూడాల్సిందే.

ఎలా ఉందంటే..?

విక్రమ్ ప్రభు 'తానక్కరన్' చూస్తే, పోలీస్ శిక్షణ ఎలా సాగుతుందో మన కళ్లకు కడుతుంది. వాస్తవానికి దగ్గరగా సాగే ఆ కథ భావోద్వేగభరితంగా ఉంటుంది. అచ్చం అలాంటి కథతోనే మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేశారు దర్శకులు సురేశ్ రాజకుమారి, హీరో విక్రమ్ ప్రభు. పోలీసులు ముఖ్యంగా కానిస్టేబుళ్లు, దిగువ ర్యాంకులో ఉన్న వాళ్ల జీవితాలు ఎలా ఉంటాయి? పని చేసే సమయంలో వాళ్లకు ఎదురయ్యే సవాళ్లు ఏంటి? ప్రాణాల మీదకు వచ్చే సమయంలో వాళ్లు తీసుకునే నిర్ణయాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడతారు? అన్న అంశాలను ఎంతో రియలిస్ట్‌గా చూపించారు. రిమాండ్ ఖైదీని బస్సులో తరలించే సన్నివేశం, అతడు తప్పించుకునే క్రమంలో జరిగే యాక్షన్ సీక్వెన్స్‌తో సినిమాను ఆరంభించిన తీరు మెప్పిస్తుంది. ఆత్మరక్షణ కోసం తుపాకీ పేల్చినా ఆ తర్వాత జరిగే పర్యవసానాలు, పోలీసులు ఎదుర్కొనే విచారణలు, కానిస్టేబుళ్లకు దక్కని ఉన్నతాధికారుల మద్దతు ఇలా పోలీసు వ్యవస్థతో అనుబంధం ఉన్నవారికి మాత్రమే తెలిసిన అనేక అంశాలను ఇందులో చూపించిన తీరు బాగుంది.

అబ్దుల్‌ను కోర్టులో హాజరు పరిచేందుకు శ్రీనివాస్ బయలుదేరడంతో కథ కీలక మలుపు తిరుగుతుంది. ఈ క్రమంలో అతడు తప్పించుకునేందుకు చేసే ప్రయత్నాలు, శ్రీనివాస్‌తో ఎస్కార్ట్‌కు వచ్చిన పోలీసుల ప్రవర్తన ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. అబ్దుల్ ఫ్లాష్ బ్యాక్, అతడి లవ్‌స్టోరీ.. అందులో ఉండే అమాయకత్వం, పల్లెటూరి వాతావరణం చూపించిన తీరు హృద్యంగా సాగుతుంది. ఐదేళ్లు రిమాండ్ ఖైదీగా ఉన్న అబ్దుల్ కోసం అతడి ప్రియురాలు వేచి ఉండటం చూస్తే స్వచ్ఛమైన ప్రేమకు దర్శకుడు సరైన అర్థం చెప్పాడనిపిస్తుంది. కొద్ది రోజుల్లో అబ్దుల్ జైలు నుంచి విడుదలవుతాడనగా కోర్టులో జరిగే ఓ సీన్ సినిమాకే హైలైట్. అదే సినిమాను మలుపు తిప్పుతుంది. పతాక సన్నివేశాలు మెప్పిస్తాయి. ఓ విషాదాంత ప్రేమకథను చూస్తాడనుకున్న ప్రేక్షకుడికి ఊహించని ట్విస్ట్ ఇచ్చి, మెప్పించిన తీరు ఆకట్టుకుంటుంది.

ఎవరెలా చేశారంటే..

కానిస్టేబుల్ శ్రీనివాస్ పాత్రలో విక్రమ్ ప్రభు ఒదిగిపోయి నటించారు. ఎలాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే పోలీసుగా ఆయన నటన మెప్పిస్తుంది. ఒకరికోసం ఒకరు బతికే ప్రేమ జంటగా అక్షయ్, అనిష్మ తమ పాత్రలకు న్యాయం చేశారు. పతాక సన్నివేశాల్లో వారి నటన హైలైట్. సాంకేతికంగా సినిమా బాగుంది. దర్శకుడు సురేశ్ రాజకుమారి సింపుల్ కథను ఎంచుకొని తన స్క్రీన్‌ప్లేతో దానిని ఆవిష్కరించిన తీరు బాగుంది.

కుటుంబంతో చూడొచ్చా: ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడొచ్చు. తెలుగు ఆడియోలో జీ5 వేదికగా అందుబాటులోకి వచ్చింది.

బలాలు

**+ నటీనటులు**

**+ స్క్రీన్‌ప్లే**

**+ క్లైమాక్స్**

**బలహీనతలు**

**- ఫ్లాష్ బ్యాక్‌లో కొన్ని సన్నివేశాలు**

**చివరిగా: 'సిరై' (Sirai) ఎంగేజింగ్ క్రైమ్ డ్రామా.**

**గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టి కోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత**



## రిటైర్మెంట్ ప్రకటించిన సింగర్ అర్జిత్ సింగ్..

బాలీవుడ్ ప్రముఖ గాయకుడు అర్జిత్ సింగ్ (Arijit Singh) ప్లేబ్యాక్ సింగింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ప్లేబ్యాక్ సింగర్‌గా ఇకపై కొత్త ప్రాజెక్టులు అంగీకరించనని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. శ్రోతలుగా ఇంతకాలం తనపై ప్రేమ, అభిమానం చూపిన వారందరికీ థాంక్స్ చెప్పారు. ఇప్పటి వరకూ తన ప్రయాణం అద్భుతంగా సాగిందన్నారు. తన రిటైర్‌మెంట్‌కు గల కారణాన్ని వెల్లడించలేదు. సినిమాలకు గుడ్‌బై చెప్పిన అర్జిత్ ఇండిపెండెంట్ సింగర్‌గా కొనసాగుతారని సమాచారం.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన అర్జిత్ ఓ రియాలిటీ షో ద్వారా గాయకుడిగా 2005లో ప్రయాణం మొదలుపెట్టారు. 2011లో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలిసారి 'మర్డర్ 2'లోని 'ఫిర్ మొహబ్బత్' పాట పాడారు. 'ఆషికీ 2'లోని 'తుమ్ హీ హో'తో శ్రోతలను విశేషంగా అలరించారు. ఈ పాటకుగానూ బెస్ట్ ప్లేబ్యాక్ సింగర్‌గా ఫిల్మ్‌ఫేర్ అవార్డునూ అందుకున్నారు. 'పద్మావత్'లోని 'బింతే దిల్', 'బ్రహ్మాస్త్ర 1'లోని 'కేసరియా' పాటలకుగానూ బెస్ట్ ప్లేబ్యాక్ సింగర్‌గా జాతీయ అవార్డులు దక్కాయి.

టాలీవుడ్‌లో..

టాలీవుడ్‌లోనూ అర్జిత్ తనదైన ముద్ర వేశారు. కనులను తాకే ఓ కల (మనం), అదేంటి ఒక్కసారి (స్వామి రారా), మాయా (నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా) తదితర పాటలు ఆయన పాడినవే. బెంగాలీ, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, అస్సామీ, పంజాబీలోనూ అర్జిత్ అదరగొట్టారు. సినీ రంగానికి గాయకుడిగా ఆయన చేసిన కృషికిగానూ కేంద్ర ప్రభుత్వం గతేడాది పద్మశ్రీ అవార్డు అందించింది.

# నేను సమయాన్ని వృథా చేశా.. కానీ: గుణశేఖర్

**ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన (Gunasekhar) కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో (Euphoria) హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు.**

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నత స్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.



## కొన్ని కథలు ముగియవు ఎందుకంటే..!

విమర్శలు, వివాదాల మధ్య విడుదలై బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టిన చిత్రం 'ది కేరళ స్టోరీ'. కేరళలో కొన్నేళ్లుగా మహిళలు అదృశ్యమైనట్లు వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వారి ఆచూకీ ఎక్కడనే ఇతివృత్తంతో దీన్ని తెరకెక్కించారు. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రాబోతున్న సంగతి తెలిసిందే. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. విపుల్ అమృత్‌లాల్ షా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మోషన్ పోస్టర్‌తోపాటు ఓ వీడియోను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ''కొన్ని కథలు ముగియవు.. మోసానికి అతీతంగా.. మానవత్వానికి అతీతంగా.. ద్వేషానికి అతీతంగా..'' అంటూ సాగుతున్న ఈ వీడియోలో ముగ్గురు మహిళలు భయం, కన్నీళ్లు, కోపంతో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఉల్కా గుప్తా, ఐశ్వర్య ఓజా, అదితి భాటియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫిబ్రవరి 27న థియేటర్లలోకి రానుందీ చిత్రం. త్వరలో టీజర్ విడుదల కానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



సిటీ టైమ్స్
తెలుగు దినపత్రిక
10
హైదరాబాద్
శుక్రవారం
30-01-2026
మైదానం మాట
@citytimesdaily
citytimesdaily.com

## న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలి

**వన్ మ్యాన్ ఆర్మీ — బి. శంకర్ ను గెలిపించండి.. సీనియర్ అడ్వకేట్ కాసుల వినోద్**



**హైదరాబాద్, జనవరి 29, (సిటీ టైమ్స్:**

హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవడంలో విఫలమైతే న్యాయం తిరస్కరించబడుతూనే ఉంటుందని, అందువల్ల సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలని సీనియర్ అడ్వొకేట్ కాసుల వినోద్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేస్తున్న బి.శంకర్ కు మద్దతుగా న్యాయవాదులతో కలిసి గురువారం ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు నేడు న్యాయం కోసం నిలబడకపోతే, మనకు ఇంకెప్పుడూ అవకాశం రాకపోవచ్చునని అన్నారు. తన ధైర్యం సమగ్రతను ఇప్పటికే నిరూపించుకున్న నాయకుడు శంకర్ కు మీ విలువైన ఓటును వేయాలని ఆయన న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.
**వన్ మ్యాన్ ఆర్మీ బి. శంకర్....** ఇతరులు మౌనం వహించాలని నిర్ణయించినప్పుడు బి. శంకర్ లేచి నిలబడి న్యాయం కోసం తన గొంతును పెంచాడు. న్యాయవాదులు కష్టపడి సంపాదించిన సంక్షేమ నిధులు దుర్వినియోగం మరియు మోసం జరిగినప్పుడు ఆయన బార్ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడారు. ఈ నిధులు మన భద్రత కోసం ఉద్దేశించబడ్డాయి. ప్రైవేట్ జేబులు నింపడానికి కాదు. న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవడంలో విఫలమైతే, న్యాయం తిరస్కరించబడుతూనే ఉంటుంది. ఇది తెలివిగా ఎంచుకోవలసిన సమయం గుడ్డిగా కాదు, ఎవరైనా తెలిసినవారు లేదా సుపరిచితులు కాబట్టి. "అభి నహి, తో కభి నహి."
**ఇప్పుడు కాకపోతే, ఎప్పుడు?.....** మనం నేడు న్యాయం కోసం నిలబడకపోతే, మనకు ఇంకెప్పుడూ అవకాశం రాకపోవచ్చు. తన ధైర్యం మరియు సమగ్రతను ఇప్పటికే నిరూపించుకున్న నాయకుడికి మీ విలువైన ఓటును ఇవ్వండి. బి. శంకర్‌కు ఓటు వేయండి వన్ మ్యాన్, వన్ మిషన్, వన్ ఓటు వేయాలని కాసుల వినోద్ కోరారు.

## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

**- రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిబిజెపి అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు**
**- పరామర్శించిన రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



**హైదరాబాద్, జనవరి 29, (సిటీ టైమ్స్):**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్‌టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, టీబీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు హర్షిత్ తేజను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత్ తేజ తన మామయ్యతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ తీవ్ర ప్రమాదంలో అతనికి కుడికాలు, కుడిచేయి విరిగాయి. ప్రస్తుతం పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, నేడు శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య హర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, సామ్రాట్ గుప్తా కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## హుజూరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

**- మున్సిపల్ పోరులో ఆధిక్యం దిశగా కాంగ్రెస్.. - బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి పలువురి చేరిక.**



**హుజూరాబాద్ సిటీ టైమ్స్ ప్రతినిధి జనవరి 29**

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది.మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.దాంట్లో భాగంగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన జున్నోజు భాస్కర్,లవన్,శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలకు దగ్గరయిందనీ,సంక్షేమాన్ని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలుస్తారని అన్నారు.పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గూడూరి రాజేశ్వరిస్వామి రెడ్డి, సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

## సైదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు?

### రోజంతా హుజురాబాద్ ప్రాంతంలో హై డ్రామా!

**హుజురాబాద్ జనవరి 30**

**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డికి.. స్థానిక పోలీస్ సిబ్బందికి మధ్య గురువారం రోజంతా హైడ్రామా నడిచింది. తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన నాయకులు కార్యకర్తలు ఈ సన్నివేశం మరింత రక్తికట్టే విధంగా తమ వంతు తోడ్పాటును అందించినట్లు ప్రచారం జరుగుతున్నది ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. నియోజకవర్గం పరిధిలోని వీణవంక మండల కేంద్రంలో అత్యంత వైభవంగా.. కనుల విందుగా.. కడు రమణీయంగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి సిద్ధమైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని.. ఆయన కుటుంబ సభ్యులను స్థానిక పోలీసులు ఆయనను వెళ్లకుండా అదుపులోకి తీసుకున్నారు. హుజురాబాద్ పట్టణానికి చెరువులో గల కేసీ క్యాంపులోని ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ నుండి కుటుంబ సభ్యులతో కలిసి వీణవంకలో జరుగుతున్న సమ్మక్కసారలమ్మ జాతర వెళ్ళేందుకు సిద్ధమవుతుండగా... ఆ జాతరకు వెళ్లేందుకు వీలులేదని పోలీసులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో మోహరించి అడ్డుకోవడం జరిగింది. తనకున్న హక్కులను కాలరాస్తున్నారని... ఎమ్మెల్యేగా లేదా సామాన్య పౌరునిగా తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు ఎందుకు వెళ్ళకూడదని ఆయన పోలీసులను పదేపదే నిలదీశారు. కానీ వారు సమాధానం చెప్పకుండా వీణవంక వెళ్లేందుకు వీల్లేదంటూ అడ్డగించడంతో ఆగ్రహం చెందిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయం సమీపంలోనే ఉన్నటువంటి వరంగల్ కరీంనగర్ హైవేపై కుటుంబ సభ్యులతో కలిసి బయటాయించి పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు.. కార్యకర్తలు పెద్ద ఎత్తున కేసి క్యాంప్ వరకు తరలివెళ్లి రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేస్తూ పోలీస్ చర్యలను నిరసించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరగడంతో ఒక దశలో హైవేపై ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. జాతర వేళ ఇటు కరీంనగర్ కు.. అటు వరంగల్ వైపు వెళ్లే వందలాది వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో పిల్లాపాపలతో దూర ప్రయాణం చేయవలసిన ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మేడారం మహా జాతరకు వెళ్లే భక్తజనులు ట్రాఫిక్ లో ఇరుక్కుపోవలసి వచ్చింది. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నదని.. ఈ పాలన ఇంకా ఎన్నో ఏళ్లు కొనసాగదని.. తాము అధికారంలోకి రాగానే పోలీసుల అంతు చూస్తామని.. కరీంనగర్ సిపి డౌన్ డౌన్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా పోలీసులకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వచ్చారు. పోలీసులపై ఒక దశలో కార్యకర్తలు తిరగబడే పరిస్థితి ఏర్పడినప్పటికీ సమయస్ఫూర్తి ప్రదర్శించిన పోలీసులు ఎమ్మెల్యేకు పదేపదే సరిది చెప్పడంతో పరిస్థితి ఎట్టకేలకు అదుపులోకి వచ్చింది. అనంతరం పోలీసులు ఎమ్మెల్యేను వెనక్కి పంపించారు. అయినప్పటికీ సాయంత్రం వేళ కౌశిక్ రెడ్డి మళ్ళీ జరుగుతున్న జాతరకు వెళ్లడంతో పోలీసులు మళ్లీ రంగ ప్రవేశం చేసి ఆయనను అదుపులకి తీసుకున్నారు. అసలు విషయం ఏమిటంటే ఎమ్మెల్యేకు ప్రత్యర్థి... వైరి వర్గం నేతగా గుర్తింపు పొందిన యూటీవీ వ్యవస్థాపకులైన ఉదయానంద రెడ్డి వర్గానికి... కౌశిక్ రెడ్డి వర్గానికి మధ్య గొడవలు జరిగే అవకాశం ఉన్నదని ముందే పసిగట్టిన పోలీసులు వాతావరణం కాకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యేను ముందు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ వర్గల్ పేర్కొన్నాయి. వీణవంక మండల కేంద్రంలో ప్రస్తుతం ఈ సంవత్సరం జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ట్రస్టీగా ఉదయానంద రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే ప్రస్తుతం సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్గానికి.. యూటీవీ అధినేత ఉదయానంద రెడ్డి వర్గానికి మొదటి నుండి వీణవంక మండలంలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే వీరిద్దరూ అత్యంత దగ్గరి బంధువులు కావడం విశేషం. అయినప్పటికీ వీరిద్దరూ వైరి వర్గాలుగా చీలిపోయి రాజకీయాలను కొనసాగిస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే పాడి కౌశిక్ రెడ్డి 2022 సంవత్సరంలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సమయంలో విడవక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వ సహాయ సహకారాలతో నిర్వహించాలని కౌశిక్ రెడ్డి ప్రయత్నాలు చేయగా.. ఈ విషయం ముందే తెలుసుకొని "అలర్ట్"అయినటువంటి ఉదయానంద రెడ్డి కౌశిక్ ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పెడుతూ జాతర జరగకుండా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఉదయానంద రెడ్డి హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేయడానికి తగిన కారణాన్ని తన పిటీషన్ లో చూపడం జరిగింది. తన స్థలంలో జరుగుతున్న జాతరను ప్రభుత్వం ఏ విధంగా నిర్వహిస్తుందని.. అందుకు తాను అంగీకరించేది లేదని పేర్కొంటూ పిటిషన్ వేయడంతో హైకోర్టు కూడా ఉదయానంద రెడ్డికి అనుకూలంగా 2022లో తీర్పును ఇవ్వడం జరిగింది. ఈ కారణం చేత ప్రతిసారి జరిగే జాతరను ఉదయానందరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలోనే జరుగుతున్న విషయం తెలిసిందే. ఆనాటి నుండి కౌశిక్ రెడ్డి వీణవంక జాతరకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అనూహ్యంగా ప్రస్తుతం జరుగుతున్న జాతరకు కుటుంబ సభ్యులతో సిద్ధమై... కార్యకర్తలు కూడా రావాలంటూ కౌశిక్ వారిని ప్రోత్సహించినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. మళ్లీ ఏదో ఒక గొడవ జరుగుతుందని భావించిన పోలీసులు ఇటు హుజూరాబాద్ లో.. అటు జమ్మికుంటలో.. వీణవంకలో పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వీణవంకలో అడుగుపెట్టడంతో విదిలేక అరెస్టు చేసి అక్కడనుండి శంకరపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. సమయం మించి పోవడంతో... అదేవిధంగా రాత్రివేళ కావడంతో ప్రస్తుతం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉంచినట్లు గురువారం రాత్రి 11 గంటలకు "సిటీ టైమ్స్" కు సమాచారం అందింది.



**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు**

# అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయండి : మేయర్

**హైదరాబాద్ 29, జనవరి 2026 :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులను ప్రారంభోత్సవ కార్యక్రమాలలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గురువారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన 11 వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 21 ఎజెండా అంశాలు (సీరియల్ నెంబర్ 1 - 21 ) , 23 సప్లిమెంటరీ ఎజెండా అంశాలకు( సీరియల్ నెంబర్ 22 - 44) మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గల స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. టేబుల్ ఐటమ్ లుగా మొత్తం 8 అంశాలను ప్రవేశ పెట్టగా వీటిలో 6 అంశాలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదానికి సిఫార్సు చేసింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మినాజుద్దీన్,సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహమ్మద్ సలీం, మహాలక్ష్మి రమన్ గౌడ్, సి.ఎన్.రెడ్డి, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు వినయ్ కృష్ణారెడ్డి , సృజన , రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు ఆర్ హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, ప్రియాంక అల, ముకుంద రెడ్డి, మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ , రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి , చంద్రకళ, సిసిపి శ్రీనివాస్, సి ఈ లు భాస్కరరెడ్డి, సహదేవ్ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్.
--స్టాండింగ్ కమిటీ ఆమోదించిన ఎజెండా అంశాలు:...స్టాండింగ్ కమిటీ అజెండా - L
1. సనత్‌నగర్ & ఫతేనగర్ ప్రాంతాల్లో స్టార్మ్ వాటర్ డ్రెయినేజ్ & సీవరేజ్ నెట్‌వర్క్ పనులకు - పరిపాలనా అనుమతి - కోరడమైనది. 2. పటేల్ నగర్ ఎస్ టి pi నుంచి డిమార్ట్ వరకు 36 మీ. వెడల్పు రోడ్ అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతి & ర్యాటిఫికేషన్ - కోరడమైనది. 3. నగరవ్యాప్తంగా ATSC ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్ నిర్వహణ కాంట్రాక్ట్ పొడిగింపు - పరిపాలనా అనుమతి - కోరడమైనది.4. 8 మంది డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడ్-IIIలను టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లుగా ప్రమోషన్ - అనుమతి - కోరడమైనది.5. శ్రీ బి. మచేందర్ (రికార్డ్ అసిస్టెంట్)ను డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడ్-IIIగా బదిలీ ద్వారా నియామకం - అనుమతి - కోరడమైనది.6. డా. విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి సీఎస్ఆర్ ప్రోగ్రాం - మౌనిక 7. ఎం ఒ యూ ను 2 సంవత్సరాలు పొడిగింపు - అనుమతి - కోరడమైనది.7. లైట్‌హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ సీఎస్ఆర్ స్కిల్లింగ్ ప్రోగ్రాం - ఎం ఒ యూ పొడిగింపు (2 సంవత్సరాలు) - అనుమతి - కోరడమైనది.8. బేగంబజార్ ఫిష్ మార్కెట్‌లో దుకాణాలను లీజు ప్రాతిపదికన కేటాయింపులో రోస్టర్ మినహాయింపు - అనుమతి - కోరడమైనది.9. మలక్‌పేట్ మున్సిపల్ క్వార్టర్ నెం.13 రిజిస్ట్రేషన్‌కు అనుమతి - కోరడమైనది.10. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అండ్ స్విమ్మింగ్ పూల్ లో స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహణకు గానూ యూజర్ ఫీజు నిర్ణయం - అనుమతి - కోరడమైనది.11. యాకూత్‌పుర ఎస్ ఆర్ టి కాలనీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి హేన్ ఒ సి - అనుమతి - కోరడమైనది.12. మౌలాలి ఆర్ ఒ బి పునరుద్ధరణ పనులకు - పరిపాలనా అనుమతి - కోరడమైనది.13. జి హెచ్ హెమ్ సి జి ఐ es ప్లాట్‌ఫాం డెవలపెంట్, డిజైన్, నిర్వహణకు & క్యూ ఆర్ కోడ్ ఆధారిత మొబైల్ యాప్ అభివృద్ధికి గానూ 3 సంవత్సరాల ఫర్ ఫ్లోటింగ్ ఆర్ టి పి - అనుమతి - కోరడమైనది.14. కొత్తగా విలీనమైన పురపాలికల జి హెచ్ హెమ్ సి శానిటేషన్, , ఎంటమాలజీ, వెటర్నరీ సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ బయోమెట్రిక్ హాజరు --విధానం - అనుమతి - కోరడమైనది.15. హైదర్‌గూడలో ప్రభుత్వ భూమి (233.73 చ.గజాలు) కేటాయింపు - అనుమతి - కోరడమైనది.16. జి హెచ్ హెమ్ సి కోసం కొత్త హెచ్ ఆర్ ఎం అప్లికేషన్ (పేరోల్ & పెన్షన్) అభివృద్ధికి ఆర్ ఎఫ్ టి - అనుమతి - కోరడమైనది.17. 3112 2025 వరకు జి హెచ్ హెమ్ సి ఆదాయ-వ్యయ నివేదిక - వివరించేందుకు అనుమతి 18. శేరిలింగంపల్లి జోన్ సర్కిల్ 20 పరిధిలో సెంట్రల్ మీడియన్స్ & ప్లాంటర్ బాక్సుల సంరక్షణ గడువు సీఎస్ఆర్ కింద మూడేళ్లకు పొడిగింపు - అనుమతి - కోరడమైనది.19. శేరిలింగం పల్లి జోన్ సర్కిల్ 20 పరిధి భాగ్యలక్ష్మి నగర్ కాలనీ లో జి హెచ్ హెమ్ సి కాలనీ పార్క్ నిర్వహణ బాధ్యతలు ప్రస్తుత ఏజెన్సీ కి సీఎస్ఆర్ కింద 2025 -2028 వరకు పొడిగింపు - అనుమతి - కోరడమైనది.20. బయో డైవర్సిటీ ఫ్లైఓవర్ కింద ట్రాఫిక్ ఐలాండ్, సెంట్రల్ మీడియం సంరక్షణ బాధ్యతలు ప్రస్తుత ఏజెన్సీ కి సీఎస్ఆర్ కింద 2025 -2028 వరకు పొడిగింపు - అనుమతి - కోరడమైనది.21. 30 112025 వరకు జి హెచ్ హెమ్ సి ఆదాయ-వ్యయ నివేదిక - సమాచారం కోసం.22. బతుకమ్మకుంట పార్క్‌కు "వి. హనుమంతరావు బతుకమ్మ కుంట"గా పేరు పెట్టడం - అనుమతి - కోరడమైనది.23. ఎల్ బి నగర్ జోన్‌లో హయత్ నగర్ సర్కిల్ ఆఫీస్ భవనం నిర్మాణం - పరిపాలనా అనుమతి - కోరడమైనది.24. ఎల్ బి నగర్ సర్కిల్ పరిధిలోని వార్డు నెంబర్ 41 హస్తినాపురంలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు - పరిపాలనా అనుమతి - కోరడమైనది.25. ఆల్వాల్ సర్కిల్ వార్డు నెంబర్ 133 లో సెలెక్ట్ టాకీస్ నుంచి మచ్చ బొల్లారం వరకూ దెబ్బతిన్న బీటీ రోడ్ అభివృద్ధికి - అనుమతి - కోరడమైనది.26. గోల్కొండ జోన్ లీజు భూముల అద్దె పునర్నిర్ణయం లేదా వేలం - నిర్ణయం - కోరడమైనది.27. కాప్రా సర్కిల్‌లో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల అభివృద్ధికి - పరిపాలనా అనుమతి - కోరడమైనది.28. సర్కిల్ 8 పరిధిలోని వార్డు నెంబర్ 20 బండ బావి వద్ద వన్ స్టాప్ ( మల్టీ పర్పస్) ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం - అనుమతి - కోరడమైనది.29. మస్జిద్‌బండ నుంచి బొటానికల్ గార్డెన్ వరకు 120 అడుగుల రోడ్డు అభివృద్ధి - అనుమతి - కోరడమైనది.30. నడిమిచెరువు (సఫిల్‌గూడ) అభివృద్ధి పనులపై పరిపాలనా అనుమతి విధానం - నిర్ణయం - కోరడమైనది.31. ఉస్మాన్ గంజ్ కల్వర్ట్ నుండి కిషన్ గంజ్ వరకుఅఫ్జల్ సాగర్ నాలా రీమోడలింగ్ - పరిపాలనా అనుమతి - కోరడమైనది.32. ఛత్రినాకా ఎక్స్ రోడ్డు నుంచి తలాబ్‌కట్ట వరకు డ్రెయిన్ విస్తరణ , రీ మోడలింగ్ - అనుమతి - కోరడమైనది.33. శివాజీ నగర్ నుంచి ఛత్రినాకా వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం - అనుమతి - కోరడమైనది.34. సి ఆర్ ఎం పి ఫేజ్ II (బీటి & సీసీ రోడ్లు) పనులకు పరిపాలనా అనుమతి - ర్యాటిఫికేషన్ - కోరడమైనది.35. హఫీజ్‌పేట్‌లో స్క్వేర్ బ్యూటిఫికేషన్ CSRw పనులకు అనుమతి - కోరడమైనది.36. 5 మంది హెల్త్ అసిస్టెంట్లను సానిటరీ ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్ - అనుమతి - కోరడమైనది.37. ఇన్ సర్వీస్ కాండిడేట్, రికార్డ్ అసిస్టెంట్ జహీర్ పాషాను మెకానిక్ పోస్టుకు బదిలీ నియామకం - అనుమతి - కోరడమైనది.38. ఎల్ బి నగర్ జోన్‌లో ఎస్ డబ్ల్యూ ఎం నిర్మాణానికి భూసేకరణతో పాటు అనుమతి - కోరడమైనది.39. జి హెచ్ హెమ్ సిజి ఐ ఎస్ పనుల కోసం పీఎం యూ కన్సల్టెన్సీ ఆర్ ఎఫ్ టి - ర్యాటిఫికేషన్ - కోరడమైనది.40. ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 27 లో పార్క్ హోటల్ ఎదురుగా సీఎస్ఆర్ కింద గ్రీనరీ అభివృద్ధి, నిర్వహణ - ర్యాటిఫికేషన్ - కోరడమైనది.41. శేరిలింగంపల్లి మోడల్ రైతు బజార్ లో బ్యాలెన్స్ ఉన్న స్టాళ్ల కేటాయింపు & రీటెండర్ - అనుమతి - కోరడమైనది.42. తార్నాక లోని మోడల్ మార్కెట్ భవనాన్ని లైట్‌హౌస్ ఫౌండేషన్‌కు నిరుద్యోగ యువత శిక్షణల కోసం అప్పగింత - అనుమతి -89 కోరడమైనది.43. డియర్‌నెస్ అలవెన్స్, డియర్‌నెస్ రిలీఫ్ 30.03% నుండి 33.67%కు పెంపు - అనుమతి - కోరడమైనది.44. కాప్రా సర్కిల్ వాల్వర్ నగర్‌లో ఫుట్ బాల్ గ్రౌండ్ అభివృద్ధి - పరిపాలనా అనుమతి - కోరడమైనది.టేబుల్ ఐటమ్ లుగా మొత్తం 8 అంశాలను ప్రవేశ పెట్టగా వీటిలో 6 అంశాలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదానికి సిఫార్సు చేసింది.టేబుల్ అంశం నెం.01.... భారతరత్న , దేశ పూర్వ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహాన్ని బర్కత్‌పురా జంక్షన్‌లో ఏర్పాటు చేయుటకు స్టాండింగ్ కమిటీ పరిశీలన మరియు నిర్ణయం కోరుతూ ప్రతిపాదన. నోట్ : కౌన్సిల్ ఆమోదం కొరకు సిఫార్సుటేబుల్ అంశం నెం.02...... ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని బైరామల్‌గూడ ఫ్లైఓవర్ సమీప రోడ్డుకు స్వర్గీయ శ్రీ వంగా మధుసూదన్ రెడ్డి గారి పేరు పెట్టుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదన. (కార్పొరేషన్‌కు సిఫారసు) . నోట్ : కౌన్సిల్ ఆమోదం కొరకు సిఫార్సుటేబుల్ అంశం నెం.03..... ఇన్‌సర్వీస్ అభ్యర్థి , ఆఫీస్ సబార్డినేట్ జి. సాయి తేజను ప్రత్యేక కారణాలతో డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడ్-III ఉద్యోగానికి నియమించుటకు ప్రతిపాదన. టేబుల్ అంశం నెం.04.... బైరామల్‌గూడ జంక్షన్ నుంచి ఒవైసీ జంక్షన్ వరకు 60 మీ. వెడల్పు రోడ్డుతో 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి RDP ఆమోదం కోరుతూ ప్రతిపాదన. (కార్పొరేషన్‌కు సిఫారసు)టేబుల్ అంశం నెం.05.... హస్తినాపురం వార్డు, దేవకమ్మ తోటలో ఎల్.బి.నగర్ సర్కిల్ కార్యాలయం & వార్డు కార్యాలయం నిర్మాణానికి పరిపాలనా అనుమతి కోరుతూ ప్రతిపాదన. (కార్పొరేషన్‌కు సిఫారసు)టేబుల్ అంశం నెం.06.... మైలార్దేవ్‌పల్లి-శంషాబాద్ రోడ్-కాటేధన్ జంక్షన్ల వద్ద 6 లేన్ల గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి సవరించిన పరిపాలనా అనుమతి కోరుతూ ప్రతిపాదన; టెండర్ల ఆహ్వానంపై చేసిన చర్యలకు ర్యాటిఫికేషన్. టేబుల్ అంశం నెం.07.... పాటిగడ్డ ఆర్ ఒ బి నిర్మాణానికి సవరించిన పరిపాలనా అనుమతి కోరుతూ ప్రతిపాదన; టెండర్ల ఆహ్వానంపై ర్యాటిఫికేషన్. టేబుల్ అంశం నెం.08.... ఎన్ ఎఫ్ సి ఎల్ జంక్షన్ వద్ద వన్‌వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్ & ఫ్లైఓవర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతి కోరుతూ ప్రతిపాదన; టెండర్ల ఆహ్వానంపై ర్యాటిఫికేషన్.

# ఇప్పల్ నర్సింగాపూర్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

**హుజురాబాద్ సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

**తాజాగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్ 10 వ వార్డు కు చెందిన శనిగారపు మౌనిక శ్రీకాంత్, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు బోరగల అజయ్ ,తో పాటు యూత్ నాయకులు ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ గారు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.10 వ వార్డు చెందిన మౌనిక శ్రీకాంత్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. .మున్సిపల్ ఎన్నికల్లో రెండు హుజురాబాద్ , జమ్మికుంట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి, బొడ్డు మొగిలి,బొడ్డు స్వామి, వల్లు తిరుపతి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్,తోట రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు.**

